ఈనాడు కృష్ణా
సోమవారం 14 ఆగస్టు 2017 16 పేజీలు

పల్లె నిద్ర
హామీలు అమలు
3లో

గ్రామ స్వరాజ్యం..
ఇంకెంత దూరం!
13లో

రూపాయి ముడివడి
అభివృద్ధి వడివడి
మధ్యపేజీల్లో

గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ముసిరే అవకాశమున్నా అత్యవసర సదుపాయాల విషయంలో వైద్యశాలలు తీసికట్టుగానే ఉన్నాయి. జిల్లా కేంద్ర ఆసుపత్రితో పాటు మరికొన్ని చోట్ల పరికరాలున్నా.. వైద్యులు, సిబ్బంది కొరత, సదుపాయాల లేమి వేధిస్తోంది. మొత్తానికి జిల్లా వ్యాప్తంగా ఆక్సిజన్ సిలిండర్లు మాత్రం అందుబాటులోనే ఉన్నాయి. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్న కైకలూరు నియోజకవర్గ కేంద్రంలోని ఆసుపత్రిలో మాత్రం దుర్భర పరిస్థితులే కనిపించాయి.



తిరువూరు ప్రాంతీయ వైద్యశాల శిశు సంరక్షణ కేంద్రంలో చికిత్స పొందుతున్న చిన్నారి

అరకొర సేవలే..

- కైకలూరు వైద్యశాలలో జనరేటర్ లేదు
- బందరులో మెరుగుపడిన సేవలు
- జిల్లాలో ప్రాణవాయువు నిల్వలు పుష్కలం

కైకలూరు, తిరువూరు, భాస్కరపురం, న్యూస్‌టుడే

జిల్లాలోని వైద్యశాలల్లో గ్రామీణ రోగులకు అరకొర సేవలే అందుతున్నాయి. వర్షాలు మొదలవడంతో అక్కడక్కడ సీజనల్ వ్యాధులు మొదలయ్యాయి. వారం రోజుల కిందట మైలవరం, ఇబ్రహీంపట్నం, తిరువూరు, విజయవాడ ప్రాంతాల్లో మలేరియా కేసులు ఎక్కువగా నమోదు కావడంతో కలెక్టర్ లక్ష్మీకాంతం వైద్యారోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడక్కడ డెంగీ, మెదడువాపు అనుమానిత కేసులు కూడా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో వైద్య, ఆరోగ్యశాఖ మరింత అప్రమత్తమై విషజ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవడంతో పాటు అత్యవసర సదుపాయాలు, పరికరాలను అందుబాటులో ఉంచాలి. కానీ జిల్లాలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్యం అందని ద్రాక్షగానే మిగిలింది. బందరులోని జిల్లా కేంద్ర ఆసుపత్రిలో సకల సదుపాయాలున్నప్పటికీ మిగిలిన వైద్యశాలల్లో మాత్రం అరకొర సేవలే అందుతున్నాయి. కొన్ని వైద్యశాలల్లో వైద్యుల కొరత, వసతుల లేమి, మరికొన్ని చోట్ల ఉపయోగించకపోవటం వంటి కారణాలతో పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందటం లేదు. ముఖ్యంగా అత్యవసర సదుపాయాలైన జనరేటర్లు, ఏసీలు, ఆక్సిజన్ సరఫరా తదితర విషయాల్లో సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తీసికట్టుగానే ఉన్నాయి. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్న కైకలూరు నియోజకవర్గ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఉన్నతీకరించినా అవసరమైన సదుపాయాల కల్పనపై నిర్లక్ష్యం తొలగలేదు.

కైకలూరులో కరెంట్ కష్టాలు : వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్న కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర పరికరాలు అందుబాటులో లేక వైద్యులు, రోగులు అవస్థలు పడుతున్నారు. 30 పడకల సామర్థ్యమున్న ఈ సామాజిక ఆసుపత్రిని ఇటీవలే 50 పడకల స్థాయికి పెంచారు. రూ.7 కోట్లతో (మిగతా 2లో)

ఆరోగ్యశాఖ పరిధిలో...	
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు	78
సామాజిక ఆరోగ్య కేంద్రాలు	12
ప్రాంతీయ వైద్యశాలలు	2
ఆరోగ్య ఉపకేంద్రాలు	620
24 గంటల ప్రసూతి పీహెచ్‌సీలు	27
పట్టణ ఆరోగ్య కేంద్రాలు	31
వైద్యవిధాన పరిషత్ పరిధిలో..	
మచిలీపట్నం జిల్లా ఆసుపత్రి	1
ప్రాంతీయ వైద్యశాలలు	5
సామాజిక వైద్యశాలలు	2

ముదినేపల్లికి చెందిన ఆటో డ్రైవరు వెంకటేశ్వరరావు నిత్యావసర సరకుల కోసం పచారీ దుకాణానికి వెళ్లాడు. ఉల్లిపాయలు కిలో ఎంతని అడిగాడు. రూ.60 అని చెప్పేసరికి కంగుతిన్నాడు. నాలుగు రోజులు కిందట రూ.13 నుంచి రూ.15లకు దొరికిన ఉల్లిపాయల ధర నాలుగు రెట్లు పెరిగింది. రోజంతా కష్టపడితే వచ్చే రూ.150 నుంచి రూ.200ల్లో ఉల్లిపాయలు తీసుకుంటే తక్కిన కూరగాయలు, బియ్యం, నిత్యావసర సరకులు కొనేదెలా అన్న మీమాంసలో ఇంటిబాట పట్టాడు.

ఘాటెక్కిన ఉల్లి



- నాలుగు రోజుల్లో నాలుగు రెట్లు పెరిగిన ధర
- మరింత పెరుగుతుందంటున్న వ్యాపారులు

న్యూస్‌టుడే, ముదినేపల్లి

ఉల్లి ధరలకు రెక్కలు రావడంతో పేద, మధ్య తరగతుల వారే కాకుండా ఉద్యోగులు సైతం కొనడానికి వెనుకాడుతున్నారు. ప్రస్తుతం జిల్లాలోని కొన్ని రైతు బజార్లలో మాత్రమే కిలో రూ.31 నుంచి రూ.34 వరకు విక్రయిస్తున్నారు. కైకలూరు రైతు బజారులో ఉల్లి దొరకడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లోని చిల్లర దుకాణాల్లో స్టాక్ లేదనే మాటలే వినిపిస్తున్నాయి. ప్రస్తుతం మార్కెట్టులో కిలో ధర రూ.60 పలుకుతుండగా మరో వారం రోజుల్లో మరింతగా పెరిగే అవకాశముందని వ్యాపార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

రోజుకు రెండు వేల టన్నులు : జిల్లాలోని సుమారు 15 లక్షల కుటుంబాల వినియోగానికి రోజుకు (మిగతా 2లో)



రైతుబజారులో ఓ దుకాణం వద్ద ఉల్లి కోసం బారులు తీరిన వినియోగదారులు

ఆనందమానందమాయె..



జిల్లాలోని వివిధ పట్టణాల్లో ఆనంద ఆదివారాన్ని విద్యార్థులు, అధికారులు కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బందరులో కలెక్టర్ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఓ యువతి నృత్యప్రదర్శన.

– వివరాలు.. 16లో

వర్షంతో ఊరట



తిరువూరు మండలంలో ఆదివారం కురిసిన వర్షానికి జలమయమైన రోడ్డు

జిల్లాలో ఆదివారం కురిసిన వర్షంతో రైతులకు కాస్త ఊరట లభించింది. వాతావరణ శాఖ వర్షాలు పడతాయంటూ చేసిన సూచన ఆశావహంగానే ఉన్నా అప్పటి వరకూ ఎలా నెట్టుకురావాలన్న ఆందోళనలో ఉన్న శివారు ప్రాంత రైతులకు వివిధ మండలాల పరిధిలో సగటున 3 సెం.మీ. మేరకు కురిసిన వర్షంతో సాంత్వన చేకూరినట్టయింది. అవసరం మేరకు నీటి సరఫరా లేకపోవడంతో ఎండిపోయే దశకు చేరుకున్న నారుమళ్లు, నాట్లపై ఆశలు వదిలేసుకోవాలనుకుంటున్న తరుణంలో పడిన వర్షం వాటిని నిలదొక్కుకునేలా చేసింది.

- శివారు ఆయకట్టుకు సాంత్వన
- ఆశావహంగా వాతావరణ శాఖ సూచన

కలెక్టరేట్, న్యూస్‌టుడే

పట్టిసీమ నీటితో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగానే ప్రారంభమైంది. గడిచిన కొన్నేళ్లకు భిన్నంగా జూన్ చివరి కల్లా కాల్వలకు నీటిని విడుదల చేయడంతో రైతులు ఒక్కసారిగా సాగుకు సమాయత్తమయ్యారు. ఆశించిన రీతిలో వర్షాలు పడకపోవడంతో ఇబ్బందులు తప్పలేదు. రమారమి 27 టీఎంసీల గోదావరి జలాలు పట్టిసీమ ద్వారా ప్రకాశం బ్యారేజికి చేరినా అది శివారు ప్రాంత అవసరాలను తీర్చలేకపోయింది. ప్రధాన కాల్వల పరిధిలో నీటి ఇబ్బందులు తలెత్తకున్నా సబ్‌ఛానళ్ల పరిధిలో నీటిమట్టాల నిర్వహణ కష్టతరంగా మారింది. జిల్లాలో 2.35 లక్షల హెక్టార్లలో వరిసాగు సాధారణ లక్ష్యం ఉంది. ఇప్పటికి (మిగతా 2లో)

అరకొర సేవలే..

(మొదటి పేజీ తరువాయి)

నూతన భవనాలను నిర్మిస్తున్నారు. 30 పడకల స్థాయిలోనే ఆసుపత్రికి అత్యవసరమైన జనరేటర్ సౌకర్యం లేదు. గతంలో హోండా కంపెనీకి చెందిన జనరేటర్ ఉండేది కానీ మరమ్మతులకు గురికావడంతో మూలన పడేశారు. ఆ తరువాత ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధులు, దాతల సాయంతో ఇన్వర్టర్లను ఏర్పాటుచేశారు. దీంతో శస్త్రచికిత్స గదిలో ఒక లైటు, ఫ్యాను, కాన్పుల గదిలో ఒక లైటు, పంకా, డాక్టర్ గదిలో లైటు, ఫ్యాను మాత్రమే పనిచేస్తాయి. ఇతర విద్యుత్తు పరికరాలు పని చేయవు. ఆక్సిజన్ సిలిండర్లు మాత్రం అందుబాటులో ఉన్నాయి.

జిల్లా ఆసుపత్రిలో మెరుగైన సేవలు : మచిలీపట్నంలోని జిల్లా ఆసుపత్రి సగటున రోజుకు దాదాపు 1200 మంది ఔట్ పేషెంట్లు, నిత్యం 500 మంది ఇన్‌పేషెంట్లు సేవలందుకుంటుంటారు. పట్టణంలోని భాస్కరపురం విద్యుత్తు ఉపకేంద్రం నుంచి జిల్లా ఆసుపత్రికి 24 గంటల పాటు నిరంతరం సరఫరా చేసేలా ప్రత్యేక లైన్ ఏర్పాటు చేశారు. రూ.25 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన రెండు జనరేటర్ల ద్వారా విద్యుత్తు సరఫరా అంతరాయాలను అధిగమిస్తున్నారు. నవజాత శిశువులుండే విభాగం కోసం ప్రత్యేకంగా 50 కిలోవాట్ల జనరేటర్‌ను ఏర్పాటు చేశారు. అన్ని జనరేటర్లు పనిచేసే స్థితిలో ఉన్నాయి.



తిరువూరు ప్రాంతీయ వైద్యశాలలో సిద్ధంగా ఆక్సిజన్ సిలెండర్

ఏసీ గదుల్లో అత్యుత్తమ సేవలు : జిల్లా ఆసుపత్రిలో దాదాపు 80 ఏసీలు ఏర్పాటు చేశారు. ఏఎంసీ (ఐసీయూ), నవజాత శిశువుల వార్డు, ఎంసీహెచ్ (మాతాశిశు సంక్షేమ విభాగం), రేడియాలజీ, సీటీ స్కాన్, ఎల్‌డీఆర్ తదితర వార్డుల్లో ఏసీలు అందుబాటులో ఉంచారు. పాత ఆసుపత్రిలో కొన్ని పాతవి ఉండటంతో అప్పుడప్పుడు మరమ్మతులు చేసేందుకు టెక్నీషియన్ అందుబాటులో ఉన్నారు. నూతనంగా నిర్మించిన మాతా శిశు విభాగంలో మాత్రం నూతన ఏసీలు ఏర్పాటు చేశారు.

☛ కైకలూరు ఆసుపత్రిలో శస్త్రచికిత్స థియేటర్, డ్యూటీ డాక్టర్ గదికి మాత్రమే ఏసీలు ఉన్నాయి. రోగులు, ఇతర ముఖ్యమైన గదులకు ఏసీలు లేవు.

ప్రాణవాయువుకు కొరత లేదు..: జిల్లా కేంద్రంలోని మచిలీపట్నం ప్రధాన వైద్యశాలతో పాటు తిరువూరు, నందిగామ, అవనిగడ్డల్లోని 50 పడకల వైద్యశాలలు, గుడివాడ, నూజివీడు 100 పడకల వైద్యశాలలు, మైలవరం, ఉయ్యూరు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో 12 నుంచి 40 వరకు ఆక్సిజన్ సిలిండర్లు ఉన్నాయి. రూ.6 వేల విలువ చేసే సిలిండర్లను ప్రభుత్వం సరఫరా చేస్తుండగా ఆక్సిజన్ నిండుకున్న ప్రతిసారీ ఫిల్లింగ్ చేసే బాధ్యతను ప్రైవేట్ గుత్తేదార్లు నిర్వహిస్తున్నారు. ఒక్కసారి ఆక్సిజన్ నింపితే సిలెండర్‌కు రూ.160లు మాత్రమే ఖర్చు అవుతుందని వైద్యులు చెబుతున్నారు. పెద్దగా ఆర్థిక భారం లేకపోవటంతో ఆక్సిజన్ కొరత లేకపోయింది. ఒక్కో వైద్యశాలలో నెలకు 8 నుంచి 35 వరకు సిలిండర్లను అవసరాన్ని బట్టి వినియోగిస్తున్నారు. పిల్లల వైద్యనిపుణుల సూచనల మేరకు అప్పుడే పుట్టిన పిల్లలకు ఆక్సిజన్ అవసరమైతే నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో (ఎస్ఎన్‌సీయూ) చికిత్స అందిస్తున్నారు. జరిగిన కాన్పులు, పుట్టిన బిడ్డ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా మాత్రమే ఆక్సిజన్ వినియోగిస్తున్నారు. మచిలీపట్నంలోని జిల్లా కేంద్ర ఆసుపత్రిలో కేంద్రీకృత ఆక్సిజన్ సిస్టం సదుపాయం కల్పించారు. క్షయ తదితర వార్డుల్లో సిలిండర్లు అందుబాటులో ఉంచారు. మూడు ఆక్సిజన్ సరఫరా ప్లాంట్ల ద్వారా నిత్యం ఆసుపత్రిలో 40 సిలిండర్లు అందుబాటులో ఉంచుతున్నారు.



ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ సిలిండర్లు

అందుబాటులో అత్యవసర పరికరాలు

అత్యవసర సమయంలో కావాల్సిన ఆక్సిజన్, ఏసీలు, జనరేటర్ సదుపాయాలన్నీ జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాం. అన్ని పరికరాలు వినియోగంలోనే ఉన్నాయి. **- అల్లాడ శ్రీనివాసరావు, ఆర్ఎంవో, బందరు**

అన్నీ సమకూరతాయి

కైకలూరు ఆసుపత్రిని ఉన్నతీకరించినందున నూతన భవనాల నిర్మాణం పూర్తి అయిన తరవాత అవసరమైన అన్ని సదుపాయాలు సమకూరతాయి. మంత్రి కామినేని శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.
-డా. డి.ప్రశాంతి, ఆసుపత్రి సూపరింటెండెంట్, కైకలూరు

ఘాటెక్కిన ఉల్లి

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు 1500 టన్నుల నుంచి 2 వేల టన్నుల వరకు ఉల్లిపాయలు అవసరమవుతాయి. తగినంత నిల్వలు మార్కెట్లోకి రాకపోవడంతో కొరత ఏర్పడింది. ప్రస్తుతం సగం సరకు కూడా అందుబాటులో లేదని వ్యాపారులు పేర్కొంటున్నారు. దీంతో బహిరంగ మార్కెట్లలో ఉల్లిపాయల ధరలను ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. రాష్ట్రంలో ఉల్లిపాయల దిగుబడి గణనీయంగా తగ్గటంతో పాటు అత్యధికంగా దిగుమతి అయ్యే కర్ణాటక, మహారాష్ట్రల్లో సాగు విస్తీర్ణం తగ్గటంతో కొరత ఏర్పడింది. జిల్లాలో ఉల్లిసాగు విస్తీర్ణం చాలా స్వల్పం. పొరుగున ఉన్న గుంటూరు జిల్లా పెనుమాక, ఉండవల్లి, కిష్టాయపాలెం, వెంకటపాలెం, యర్రబాలెం, మందడం, నిడమర్రు గ్రామాల్లో దాదాపు 5,000 ఎకరాల్లో సాగయ్యేది. వీటిలో చాలా గ్రామాల పొలాలు రాజధాని నిర్మాణానికి చేపట్టిన భూసమీకరణలో ఉండటంతో అక్కడ సాగు నిలిచిపోయింది. సాధారణంగా ఎకరా విస్తీర్ణంలో ఉల్లి సాగుకు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకాలు, కూలి ఖర్చులు కలిపి రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు పెట్టుబడి ఉంటుంది. ఇంత పెట్టుబడి పెట్టినా ఎకరాకు అయిదు నుంచి ఏడు టన్నులు మాత్రమే దిగుబడి వస్తుంది. కిలో రూ.10 ఉన్నా రైతులకు పెట్టుబడి రాని పరిస్థితి. కల్లాల్లో కొనుగోలు చేసే వ్యాపారులు అంతకు మించి రైతులకు చెల్లించకపోవడంతో గిట్టుబాటు కావడం లేదని ఎక్కువ మంది ఉల్లి సాగు నుంచి తప్పుకొన్నారు. గత మూడు, నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి ఉండటంతో జిల్లా వ్యాపారులు కర్నూలు నుంచి దిగుమతి చేసుకునేవారు. ప్రస్తుతం అక్కడ కూడా దిగుబడి తగినంతగా లేకపోవడంతో కొరత పీడిస్తోంది. దీనికి తోడు వ్యాపారులు సృష్టిస్తున్న కృత్రిమ కొరతతో సామాన్యులకు ఉల్లి అందడం లేదు.

ఉల్లి అట్టు బంద్ : ఇళ్లలోనే కాదు.. హోటళ్లలోనూ ఉల్లి మాట ఎత్తితే దుకాణదారులు లేదంటూ చేతులెత్తేస్తున్నారు. ఉల్లి అట్టు, ఉల్లి వడ, చపాతీల్లోకి ఇచ్చే ఉల్లిపాయ ముక్కలు, పెరుగు చట్నీలోనూ నిలిపివేశారు. మినప అట్టు, పెసర అట్టుల్లో అసలు ఉల్లి ముక్క కూడా వేయటం లేదు. కొన్ని హోటళ్లలో ఉల్లి అట్టు లేదంటూ బోర్డులు పెట్టేశారు.

ప్రభుత్వం ప్రకటించినా.. : రెండేళ్ల కిందట రైతుబజార్లలో రాయితీ ధరకు ఉల్లి విక్రయాలు చేపట్టినట్లే ఈసారి కూడా చర్యలు తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. తగినంత నిల్వలు లభ్యం కానందున రైతుబజార్లలో రాయితీ అమ్మకాలు ఇంకా జిల్లాలో మొదలవలేదు. వారం రోజులు ఆగితే తప్ప రైతు బజార్లలో ఉల్లి అమ్మకాలు ప్రారంభం కాకపోవచ్చని అధికారులు చెబుతున్నారు.

ఉల్లి భారమిలా..

7వ తేదీ వరకు	: కిలో రూ.15
ప్రస్తుతం	: రూ.55 నుంచి రూ.60

రైతుబజార్లలో డిజిటల్ ధరల బోర్డులు ఏర్పాటు చేయాలి

విజయవాడ సబ్ కలెక్టరేట్: కూరగాయల ధరల్లో తేడాలు రాకుండా జిల్లాలోని అన్ని రైతుబజార్లలో డిజిటల్ ధరల బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు, తూకాల్లో మోసాలను నివారించడానికి ఎలక్ట్రానిక్ కాటాల వినియోగానికి చర్యలు తీసుకున్నట్లు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. నగరంలోని స్వరాజ్యమైదాన్ రైతుబజారులో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ ధరల బోర్డును కలెక్టరు ఆదివారం పరిశీలించారు. ఎలక్ట్రానిక్ కాటాలను దుకాణదారులకు వాయిదాల చెల్లింపు విధానంలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతుబజారులో తాగునీటి సరఫరా, మరుగుదొడ్లు తదితరాలపై ఆరా తీశారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమంగా ఉన్న స్వరాజ్య మైదాన్ రైతుబజారులో ఒక బ్యాంకు శాఖను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక్కడ విక్రయాలను నిర్వహించుకునే రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి రుణాలను ఇప్పించేలా చూడాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏడీఎం రాజాబాబు, ఎస్ఎంవో వెంకటేశ్వరరావు, ఈఓ ఎం.శ్రీనివాసశాస్త్రి పాల్గొన్నారు.

21 టన్నుల ఉల్లిపాయలు రాక : కర్నూలు నుంచి 475 బస్తాల (21 టన్నుల) ఉల్లిపాయలు ఆదివారం రాగా, వీటిని నగరంలోని 5 రైతుబజార్లకు పంపిణీ చేశారు. స్వరాజ్యమైదాన్ రైతుబజారుకు 200 బస్తాలు, పటమటకు 195, భవానీపురానికి 30, పాయకాపురం, అజిత్‌సింగ్‌నగరు రైతుబజార్లకు 25 బస్తాల చొప్పున సరఫరా చేశారు. ఈ క్రమంలో రైతుబజార్లలోని పలు దుకాణాల్లో ఉల్లిపాయలు లభ్యం కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. స్వరాజ్యమైదాన్ రైతుబజారు పరిశీలనకు వచ్చిన కలెక్టరు ఉల్లి విక్రయాలు, సరకు రాకపై ఆరా తీశారు. అదే సమయంలో లారీలో ఉల్లిపాయలు దిగుమతి అవుతున్న వైనాన్ని కలెక్టరు పరిశీలించారు.

తక్కువ ధరకు అందించాలి



ఐదు రోజుల క్రితం వరకు రూ.15 ఉన్న ఉల్లిపాయలు ఒక్కసారిగా రూ.60 అంటున్నారు. అసలు కొన్ని దుకాణాల్లో దొరకటమే లేదు. రైతుబజార్లకు వెళ్లమంటున్నారు. అక్కడ బోర్డులు తప్పించి ఉల్లిపాయలు ఉండటం లేదు. ఉన్నా నాసిరకానివే రూ.35 అంటున్నారు. ఇంత పెట్టి ఏమి కొనుక్కుంటాం. రేషన్ దుకాణాల్లో, రైతుబజార్ల ద్వారా పంపిణీ చేస్తే బాగుంటుంది.
- సీహెచ్ నర్సమ్మ, గృహిణి

కొనలేకపోతున్నాం..



రోజురోజుకూ ఉల్లిపాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. నిన్నటి వరకు కిలో రూ.15 ఉండేవి. ఇప్పుడు రూ.60 అంటున్నారు. ఇలాగయితే ఇక సామాన్యులు పరిస్థితి ఏమిటి? అంత రేటు పెట్టి ఎలా కొనుగోలు చేయగలం? ఉల్లిపాయలను కొనటం మరిచిపోవటమే.
- కె.రాంబాబు, ఊటుకూరు

తప్పిన ప్రమాదం

కృష్ణలంక, న్యూస్‌టుడే: లారీని ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో ఒక్కసారిగా మొత్తం పొగ అలుముకుని మంటలు రేగడంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. ఎవరికీ ఏ ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. విజయవాడ బెంజిసర్కిల్ సమీపంలోని జ్యోతి కన్వెన్షన్ కూడలి వద్ద ఆదివారం ఉదయం ఈ సంఘటన జరిగింది. గుంటూరు డిపోకు చెందిన ఏపీ07టిజి 6789 నంబరు గల సూపర్‌లగ్జరీ బస్సు విశాఖపట్నం వెళుతుండగా.. విజయవాడ బెంజిసర్కిల్ సమీపంలో వచ్చేసరికి ముందుగా వెళుతున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు రేడియేటర్ పగిలి అందులోని వేడి నీరు పడి లోపల తీగలు కాలాయి. దీంతో షార్ట్‌సర్క్యూట్ అయి మంటలు వ్యాపించి పొగ అలుముకుంది. భీతిల్లిన ప్రయాణికులు ప్రధాన ద్వారం నుంచి వెలుపలకు వచ్చేందుకు యత్నించినప్పటికీ అది తెరుచుకోక పోవడంతో ఆందోళన చెందారు. ప్రమాదాన్ని గమనించిన స్థానిక ప్రజలు, పోలీసులు హుటాహుటిన బస్సు వద్దకు చేరుకుని అత్యవసర ద్వారాల గుండా ప్రయాణికులను బయటకు తీసుకువచ్చారు. ముందు వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. ఈ సంఘటనతో రహదారిపై కిలోమీటరు మేర ట్రాఫిక్ స్తంభించింది. ఆర్టీసీ అధికారులు వేరొక బస్సు ద్వారా ప్రయాణికులను తరలించారు.



సంఘటనా స్థలంలో అల్లుకున్న పొగలు

వర్షంతో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

వెద, సాధారణ పద్ధతుల ద్వారా రమారమి 1.50 లక్షల హెక్టార్లల్లో నాట్లు పూర్తయ్యాయి. మిగిలిన విస్తీర్ణానికి సరిపడా నారుమళ్లు సిద్ధంగా ఉన్నాయి. ప్రకాశం బ్యారేజీ నుంచి నీరు విడుదల చేస్తున్నా శివారు ప్రాంతాలకు వచ్చే వెసులుబాటు లేకుండా పోయింది. గత నెలలో వర్షపాతం కూడా ఆశించిన మేరకు లేకపోవడంతో సమస్య మరింత తీవ్రమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. నారు సిద్ధంగా ఉన్నా సమృద్ధిగా నీరు లేకపోవడంతో నాట్లు వేసేందుకు వెనకడుగు వేయాల్సిన ఇబ్బందులు నెలకొన్నాయి. వెదసాగు చేపట్టిన రైతులతో పాటు అవనిగడ్డ, నాగాయలంక, మచిలీపట్నం, కృత్తివెన్ను, బంటుమిల్లి, గూడూరు తదితర మండలాల పరిధిలోని శివారు ప్రాంత రైతులు నారుమళ్లు బతికించుకునేందుకు అగచాట్లు పడుతున్నా నీరు అందకుండా పోయింది. ఇదే విషయంపై ఇటీవల నిర్వహించిన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు శివారు ప్రాంత సమస్యలను జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన వారబందీ పద్ధతిపై నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా సమస్య యథాతథంగానే ఉంది. శివారు ప్రాంతాలకు నీరు చేరేలా పర్యవేక్షించేందుకు జేసీ-2 ఇన్‌చార్జిగా నియమించడంతో పాటు రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేసినా ముఖ్య కాల్వల్లో నీటిమట్టం లేకపోవడం తక్షణ చర్యలకు విఘాతంగా మారింది. బందరు మండలం చిన్నాపురంలో శనివారం రాత్రి పల్లెనిద్ర చేసిన కలెక్టర్‌కు పరిసర రైతులు తమ నీటి ఇబ్బందిని గురించి వివరించడంతో పాటు అదనపు మొత్తంలో నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఓ పక్క వర్షం లేక, మరో పక్క కృష్ణా జలాల జాడ లేని పరిస్థితుల్లో ఎండు దశకు వచ్చిన నారును ఎలా బతికించుకోవాలా అన్న సంశయం అన్నదాతలకు కంటి మీద కునుకు కరవయ్యేలా చేసింది.

జీవం పోసిన వర్షం

వారబందీ పద్ధతి అమలు చేస్తున్నా అధికారిక ఒత్తిళ్లు, ఇతరత్రా కారణాలతో శివారు ప్రాంతాలకు నేటికీ సక్రమంగా నీరు చేరడం లేదు. ఘంటసాల, మచిలీపట్నం, గూడూరు, కోడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను తదితర మండలాల పరిధిలోని శివారు ప్రాంతాల్లో ఆకుమడుల పరిస్థితి దయనీయంగా మారింది. నాట్లు పూర్తయిన మెరక పొలాలు కూడా నెర్రలు వారే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ దశలో ఆదివారం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పడిన వర్షం నారుమళ్లతో పాటు ముఖ్యంగా వెద సాగుకు జీవం పోసింది. తిరువూరు, నాగాయలంక మండలాల పరిధిలో 4 సెం.మీ., మోపిదేవి, చల్లపల్లి ప్రాంతాల్లో 3 సెం.మీ., విస్సన్నపేట, చాట్రాయి, ఘంటసాల, కైకలూరు, మండవల్లి, కృత్తివెన్ను, తదితర ప్రాంతాల పరిధిలో 2 నుంచి 3 సెం.మీ. వర్షపాతం నమోదయ్యింది. మరో భారీ స్థాయిలో వర్షం పడకున్నా అరకొరగా అందుతున్న సాగునీటికి ప్రస్తుత వర్షం కూడా తోడవడం రైతులకు ఉపశమనం కల్పించేదిగా ఉంది. శివారు ప్రాంతాల్లో ఆశ వదిలేసుకోవాలనుకునే స్థితిలో ఉన్న నారుమళ్లకు ఊపిరి పోసినట్లయింది. మొత్తం మీద ప్రస్తుత వర్షం, పట్టిసీమ నీరు, ఈ నెలతో పాటు వచ్చే నెలలో కూడా సాధారణ వర్షపాతం ఉంటుందన్న వాతావరణ శాఖ సూచనలతో నీటిక్షామ ప్రాంతాల నుంచి గట్టెక్కవచ్చనే ఆశావహ దృక్పథం రైతుల్లో వ్యక్తమవుతోంది.

పల్లెనిద్ర హామీలు అమలు

కలెక్టర్ ఆదేశాలతో సమకూరిన వసతులు

చిన్నాపురం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: పల్లెనిద్ర సందర్భంగా కలెక్టర్ లక్ష్మీకాంతం ఇచ్చిన హామీలు తక్షణం అమల్లోకి వస్తున్నాయి. ప్రభుత్వం తలపెట్టిన పల్లెనిద్ర కార్యక్రమానికి శనివారం మండల పరిధిలోని చిన్నాపురం గ్రామంలో కలెక్టర్ శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసిన సందర్భంగా పాముకాటు వ్యాక్సిన్లు లేవనే విషయాన్ని గ్రామస్థులు తెలిపారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో డంపింగ్‌యార్డ్ సమీపంలో విద్యుత్ బల్బులు లేని కారణంగా ఇబ్బందులు పడాల్సి వస్తోందని మహిళలు చెప్పారు. వెంటనే ఆయా సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించడంతో పీహెచ్‌సీలో అవసరమైన సిబ్బంది నియామక పక్రియపై దృష్టి సారించడంతో పాటు ఆదివారం నాటికల్లా వ్యాక్సిన్, షుగర్ కిట్లు సమకూరాయి. డంపిగ్‌యార్డ్ వద్ద విద్యుత్తు స్తంభాలకు బల్బులు ఏర్పాటు చేశారు. స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో రాత్రి బస చేసిన కలెక్టర్ ఆదివారం ఉదయం రోజువారీ దస్త్రాలను పరిశీలించారు. కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటించి వారితో కలిసి యోగాసానాలు వేయడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యం కల్పించే యత్నం చేశారు. బాగా చదువుకోవాలని, ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వసతిగృహంలో ఫ్యాన్‌లు, లైట్లు కావాలని విద్యార్థులు కోరడంతో తక్షణం ఏర్పాటు చేయాలన్న ఆయన ఆదేశాల మేరకు ఆదివారం ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేశారు.



పీహెచ్‌సీలో సమకూరిన టీకాలు


వసతిగృహంలో ఏర్పాటుచేస్తున్న ఫ్యాను

నెమలి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

నెమలి (గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో నాలుగు రోజులపాటు నిర్వహించే పవిత్రోత్సవాలు ఆదివారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రధానార్చకులు టి.గోపాలాచార్యులు ఆధ్వర్యంలోని రుత్విక బృందం శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలకు శ్రీకారం చుట్టింది. తొలిరోజు వేణుగోపాలస్వామి ఆలయంలో విష్వక్సేన పూజ, అఖండ దీపారాధన, దీక్షా స్వీకరణ, రక్షాబంధన్, అంకురార్పణ, వాస్తుపూజ, పవిత్రాలకు పూజలు చేశారు. ఎంపీటీసీ సభ్యుడు వి.వెంకట్రావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.రామాంజనేయులు, ఆలయ కమిటీ సభ్యురాలు ఎస్.పద్మావతి, పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.


ఉత్సవాలకు సిద్ధం చేసిన పవిత్రాలు

దేవాలయాల అభివృద్ధికి ధర్మకర్తలు కృషి చేయాలి: ఎంపీ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయాల అభివృద్ధికి ధర్మకర్తలు కృషి చేయాలని ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) సూచించారు. విజయవాడలోని దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త చంద్రుపట్ల లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో ధర్మకర్తల అభినందన సభ పెనుగంచిప్రోలులో ఆదివారం నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడుతూ దేవాలయాల విశిష్టతను పెంచేలా ధర్మకర్తలు వ్యవహరించాలన్నారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మాజీ మంత్రి నెట్టెం రఘురాం మాట్లాడుతూ ధర్మకర్తలు ధర్మ నిరతితో దేవాలయాల్లో సేవలు అందించాలని కోరారు. భక్తులకు వసతుల కల్పనే పరమావధిగా కృషి చేయాలన్నారు. అప్పుడే దేవాలయాలు మరింత అభివృద్ధి చెందుతాయని చెప్పారు. దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ధర్మర్తల మండలి ఛైర్మన్ గౌరంగబాబు, ఇతర ధర్మకర్తలను వారు ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ శక్తి మేరకు దేవాలయంలో సేవలు అందిస్తామని తెలిపారు. తొలుత వారంతా తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారిని ఆలయ ఛైర్మన్ కర్ల వెంకట నారాయణ, ఈవో రఘునాథ్ ప్రత్యేకంగా ఆహ్వానించి అమ్మవారికి పూజలు చేయించారు. అందరిని అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు చింతల సీతారామయ్య, జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, కట్టా నరసింహారావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లెల గాంధీ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు వెల్ది శ్రీను, జడ్పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు చావా అనసూయ, వూట్ల నాగేశ్వరరావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, చిరుమామిళ్ల బుజ్జి, జిల్లేపల్లి సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.


అభినందన సభలో మాట్లాడుతున్న ఎంపీ నాని

జీఎస్టీ సువిధ కేంద్రం ప్రారంభం

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ అనుమతితో ఆంధ్రప్రదేశ్‌లో జీఎస్టీ సేవలు ప్రారంభించినట్లు బోధ్ ట్రీ సంస్థ ప్రధానాధికారి సత్యనారాయణ తెలిపారు. జీఎస్టీ అమలులో వ్యాపారులకు ఎటు వంటి ఇబ్బందులు తలెత్తినా తగిన సలహాలు, సూచనలు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సువిధ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆదివారం ఉదయం గవర్నర్‌పేట లెనిన్ సెంటరులోని ఒక హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో నగరంలో వ్యాపారులకు అందిస్తున్న జీఎస్టీ సేవల వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ది మాండమస్ సంస్థ ద్వారా వ్యాపారులకు జీఎస్టీలో వచ్చే ఇబ్బందులను గుర్తించి వాటికి పరిష్కారాలు చూపిస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా 34 సంస్థలకు అనుమతి ఇవ్వగా తమ సంస్థ దానిలో ఒకటని తెలిపారు. మాండమస్ సంస్థ సీఈఓ కె.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాకు 20 సువిధ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా జీఎస్టీ జీఎస్టీ రిజస్ట్రేషన్, క్రియేషన్, ఎకౌంటింగ్, ఇన్వాయిస్, డేటా ఎంట్రీ తదితర సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీలో ఎవరికైనా సందేహాలు వస్తే మాంటిస్సోరి కళాశాల రోడ్డులోని పార్థవి టెక్నాలజీస్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సువిధ కేంద్రం ప్రతినిధులు రమేష్, సత్య కరుణ్, నరేష్‌బాబు, భవానీ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ఉద్యమాల్లో ఏఐటీయూసీది కీలకపాత్ర

సంఘం రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్

నందిగామ, న్యూస్‌టుడే: కార్మిక ఉద్యమాల్లో ఏఐటీయూసీ కీలకపాత్ర పోషిస్తోందని సంఘం రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రావుల రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆదివారం కోస్తాంధ్ర జిల్లాల కార్మికుల శిక్షణ తరగతులు రెండో రోజు నిర్వహించారు. వీటికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జరబన నాగేశ్వరరావు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని చెప్పడం మినహా చేసిందేమీ లేదన్నారు. దొడ్డిదారిన కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని తెలిపారు. యాజమాన్యాల వైఖరికి వ్యతిరేకంగా, హక్కులు సాధించుకునేందుకు కార్మికులు చేసే సమ్మెలను నిషేధించడానికి చూస్తున్నారని విమర్శించారు. కార్మికులంతా కలిసి ఐక్యంగా పోరాటం చేస్తే ప్రభుత్వాలు సైతం దిగి రాక తప్పదని చెప్పారు. పురపాలక కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.తులశేంద్ర మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు చివరి వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దోపిడీ రహిత సమాజం కోసం అమర జీవులు చూపిన మార్గాల్లో ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాయపనేని హరికృష్ణ, జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్నీడి యలమందరావు, జిల్లా కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు, సీపీఐ పట్టణ కార్యదర్శి బండారు వెంకట్రావు, నాయకులు పర్చూరి రాజేంద్రబాబు, ఆవుల గోపీనాథ్, కిరణ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రవీంద్రనాథ్

రైల్వేస్టేషన్ జనసంద్రం

కిక్కిరిసిన రైళ్లు.. ప్రయాణికుల అవస్థలు

విజయవాడ, న్యూస్‌టుడే: వరుస సెలవుల నేపథ్యంలో విజయవాడ రైల్వేస్టేషన్ జనసంద్రంగా మారింది. మంగళవారం వరకు వరుస సెలవులు ఉండడంతో ఎక్స్‌ప్రెస్, ప్యాసింజరు, ప్రత్యేక రైళ్లన్నీ రైళ్లు కిక్కిరిసి నడిచాయి. విజయవాడ నుంచి ఉదయం బయలుదేరు పినాకిని, రత్నాచల్, శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, లింక్, ప్రశాంతి, యశ్వంత్‌పూర్, జన్మభూమి, కృష్ణా, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, రాత్రి హౌరా, సికింద్రాబాద్ వళ్లే రైళ్లల్లో నిల్చునేందుకు కూడా చోటు దొరకకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఇక రాత్రి సమయాల్లో నడుస్తున్న రైళ్లు కూడా రద్దీగా ఉన్నాయి. ముఖ్యమంగా బెంగళూరు, సికింద్రాబాద్ వెళ్లే రైళ్లకు అమాంతం డిమాండ్ పెరిగింది. దాదాపు అన్ని ప్రాంతాలకు వెళ్లే రైళ్లల్లో రిజర్వేషన్ టికెట్లన్నీ పూర్తయి భారీ వెయిటింగ్ లిస్టులు దర్శనమిస్తున్నాయి. దీంతో తత్కాల్ టికెట్లకు ఒక్కసారిగా డిమాండ్ ఏర్పడి కౌంటరు ప్రారంభించిన నిముషాల వ్యవధిలోనే టికెట్లు పూర్తయి వెయిటింగ్ లిస్టుకు చేరుకుంటున్నాయి. రద్దీ కారణంగా రైల్వేస్టేషన్‌లోని విచారణ కేంద్రం, బుకింగ్ కౌంటర్ల వద్ద ప్రయాణికులు బారులు తీరి ఉంటున్నాయి.

టీటీఈల నిలువు దోపిడీ

విజయవాడ నుంచి సికింద్రాబాద్, బెంగళూరు, హౌరా వెళ్లే రైళ్లల్లో కొంత మంది యువ టీటీఈలు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రిజర్వేషన్లు ఫుల్ అవడంతో రిజర్వేషన్ బోగీలో నిల్చున్నా ప్రయాణికుల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎటువంటి రసీదులు ఇవ్వకుండానే డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. సెలవులు, రద్దీ సమయాల్లో ఇటువంటివి అరికట్టాల్సిన రైల్వే విజిలెన్స్ విభాగం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో ప్రయాణికులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఇక ఏసీలకు సైతం డిమాండ్ అమాంతం పెరిగింది. సికింద్రాబాద్‌కు స్లీపర్‌కు రూ.500 వరకు, ఏసీలకు వేయి రూపాయిల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు మంగళవారం వరకు ప్రత్యేక రైళ్లు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నేడు ‘మీకోసం’ కార్యక్రమం రద్దు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కృష్ణాష్టమి కారణంగా సెలవు రోజు కావడంతో కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించాల్సిన ‘మీకోసం’ కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి కూడా సెలవు రోజు ఆటంకంగా మారింది. వాస్తవంగా ఈనెల నుంచి ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమానికి ముందు డయల్ యువర్ కలెక్టర్ నిర్వహించాల్సి ఉంది. తొలి సోమవారం అయిన 7వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యక్రమాల కారణంగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి కలెక్టర్ హాజరు కాలేకపోయారు. రెండో సోమవారం కృష్ణాష్టమి రూపేణా సెలవుతో డయల్.. కార్యక్రమానికి మరోసారి ఆటంకం ఏర్పడింది.

అవధానం.. తెలుగు వారి సొత్తు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : అవధాన ప్రక్రియ తెలుగు వారి సొత్తు అని రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ విజయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం విజయవాడలోని కల్చరల్ సెంటర్ ఆఫ్ అమరావతి, విజయవాడలో ఆంధ్రాఆర్ట్సు అకాడమీ, కల్చరల్ సెంటర్, పోలవరపు కోటేశ్వరరావు కళాసమతి, శారదా స్రవంతి ఆధ్వర్యంలో ‘అష్టావధానం’ సదస్సు నిర్వహించారు. అవధాని దూపాటి రామాచార్యులు పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు అలవోకగా, చమత్కారంగా సమాధానాలిచ్చి సభికులను రంజింపచేశారు. కోనేరు కల్పన అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా కేంద్ర పీఎఫ్ కమిషనర్ డాక్టర్ జాయ్‌వళయిన్, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అష్టావధానంలో దూపాటి రామాచార్యులు తదితరులు

మచిలీపట్నం

సినిమాలు

శ్రీనటరాజ్- రతీమన్మథులు **రేవతి-** గౌతమ్‌నంద **మినీరేవతి-** నిన్నుకోరి **శ్రీవినాయక్-** జయ జానకినాయక **సిరికృష్ణ-** లై **సిరివెంకట్-** ఫిదా **వెంకటేశ్వర-** నేనే రాజు నేనే మంత్రి **రాంశాంతి-** నక్షత్రం **రామరాజు-** -టాయ్‌లెట్ **బృందావన్-** దువ్వాడ జగన్నాథమ్

రైతుబజారు కూరగాయల ధరలు(నిన్నటివి)

కిలో రూపాయల్లో వంగ 26, బెండ 16, దొండ 14, టమాట 37, సొర 05, 04, దోస 14, బంగాళదుంప13, పచ్చిమిర్చి 30, బీర 14, బీట్‌రూట్ 20, బీన్స్ 50, అలసందలు 28, చిలకడదుంప 26, క్యాబేజీ 18, అరటికాయ 7, 8, మునగ 05, 04, చామ 26, కాకర 16, కంద 30, కీరదోస 20, క్యాప్సికం 47, ఉల్లిపాయలు 31, క్యారెట్ 54, కొత్తిమీర 10, 05, గోరుచిక్కుడు 22

అవీ..ఇవీ

చిలకలపూడి, న్యూస్‌టుడే: ఆదివారం తాళ్లపాలెం, పెదపట్నం చర్చిలతో పాటు మంగినపూడి ప్రాంతంలోని తరంగిణి మాత దేవాలయంలో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు. ❖ తాళ్లపాలెం, పల్లెతాళ్లపాలెం తదితర ప్రాంతాల్లో నీరు మురికిగా వస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి స్వచ్ఛమైన మంచినీరు అందించే విధంగా తగు ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

❖ శిరివెళ్లపాలెం గ్రామ పరిధిలో మహాలక్ష్మీ అమ్మవారి సంబరాన్ని నిర్వహించారు. గ్రామస్థులు పాల్గొన్నారు.

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: నెలకుర్రు గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

❖ భోగిరెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయ సమీపంలో కొందరు ఆకతాయిలు మద్యం సేవించి ఆ సీసాలను చెరువులో పడవేస్తుంటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలి.

నియోజకవర్గంలో నేడు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: పట్టణంలో నేడు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. బందరుకోట గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు.

● పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని జ్యోతిరావుపూలే విజ్ఞాన కేంద్రంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించనున్నారు.

● మచిలీపట్నంలోని టౌన్‌హాల్‌లో సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు జరిగే తెలుగుదేశం పార్టీ (రూరల్)సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు పాల్గొంటారు.

కాలనీ కబుర్లు

భాస్కరపురం,న్యూస్‌టుడే: లక్ష్మణరావుపురంలో డ్రెయినేజి పనులు మొదలు పెట్టి పలు కారణాల వల్ల మధ్యలో వదిలేశారు. దీని కారణంగా ఇళ్ల మధ్య మురుగు నీరు చేరి దోమలు వృద్ధి చెంది వ్యాధులు వ్యాపిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

★ కలెక్టర్ బంగ్లా వెనుక నూతనంగా నిర్మించిన సబ్‌స్టేషన్ వద్ద నాలుగురోడ్ల కూడలి ఉంది. అక్కడ వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

★ బందరు బస్‌స్టాండ్‌లో యాచకులు రాత్రి సమయంలో ప్లాట్‌ఫారాలపైనే నిద్రిస్తున్నారని పలువురు ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి యాచకులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు.

★ శనివారం-సోమవారం వరకు మచిలీపట్నం నుంచి విజయవాడకు అధిక సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తుంటారని వారి సౌలభ్యం కోసం మరిన్ని సర్వీసులను ఏర్పాటు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

భాస్కరపురం,న్యూస్‌టుడే: నేటి బాలలే రేపటి పౌరులు అని మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వెంకట గోపాల కృష్ణయ్య, అనంత రత్నమ్మ ఛారిటబుల్ ట్రస్ట్, కృష్ణాజిల్లా ఆర్యవైశ్య ఆఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వహించారు. మున్సిపల్ పాఠశాలలో నిర్వహించిన దేశభక్తి గీతాలు,వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఛైర్మన్ బాబా ప్రసాద్ చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలవురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సూర్య వర ప్రసాద్,శారదా తదితరులు పాల్గొన్నారు.

కనిపించని

'పల్లె వెలుగు'లు

★ ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక పల్లెవాసుల ఇబ్బందులు

★ ఆటోలే దిక్కు

న్యూస్‌టుడే-పోర్టురోడ్డు

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాల్సిన పల్లెవెలుగు బస్సులు వారికి కష్టాలనే మిగులుస్తున్నాయి. ఆయా బస్సు సర్వీసులను రద్దుచేయడంతో రవాణా సౌకర్యం లేక తప్పనిసరి పరిస్థితుల్లో పల్లెవాసులు ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు రోజుకు ఇన్ని ట్రిప్పులు అని నడిపేవారు. రాను రాను అవి కనుమరుగు కావడంతో పల్లెలకు ఆర్టీసీ సేవలు దూరమవుతున్నాయి.



మచిలీపట్నం నియోజకవర్గంలో మొత్తం 34 పంచాయతీలుండగా సుమారు 50వేలకు పైచిలుకు ప్రజలు నివసిస్తున్నారు. పోలాటితిప్ప, గరాలదిబ్బ, కేపీటీపాలెం, పల్లెతుమ్మలపాలెం, కోన, మాలకాయలంక, గరువు, పెదయాదర, నెలకుర్రు, పెదపట్నం, కానూరు, సరంగిపాలెం, కమ్మవారిచెరువు, వాడపాలెం తదితర గ్రామాలు శివారు గ్రామాలుగా పరిగణిస్తారు. మండల పరిధిలోని ఉన్న అన్ని గ్రామాల నుంచి మచిలీపట్నానికి నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తారు. ముఖ్యంగా పల్లె ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు గాను తప్పనిసరిగా కళాశాలలను ఆశ్రయించాల్సి ఉంటుంది. అన్ని కళాశాలలు, విశ్వవిద్యాలయం బందరులోనే ఉన్న కారణంగా వారు ప్రతిరోజు బందరు రావాల్సి ఉంది. మరోవైపు ప్రభుత్వ కార్యాలయాలు బందరులోనే ఉండటం వలన ప్రతి రోజు అనేక మంది ప్రజలు బందరు వచ్చి పోతుంటారు. అయితే వీరి రాకపోకలకు అనేక గ్రామాల నుంచి బస్సు సౌకర్యం లేక ఆటోలనే ఆశ్రయించాల్సి వస్తోంది.



భోగిరెడ్డిపల్లికి వెళ్లాలంటే సిటీ బస్సే దిక్కు

గతమెంతో ఘనం ..

గతంలో కమ్మవారిచెరువు, పెదయాదర గ్రామాలకు చిన్నాపురం, గుండుపాలెం, రుద్రవరం గ్రామాల మీదగా ప్రతి గంటకు ఒక బస్సు చొప్పున నడిచేది. పెదపట్నం గ్రామానికి మంగినపూడి, తాళ్లపాలెం గ్రామాల మీదగా బస్సులు నడిచేవి. దీంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తేవి కావు. కానీ కాలక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్సు సర్వీసులను ఒక్కొక్కటిగా రద్దు చేసుకుంటూ వచ్చింది. దీంతో ప్రజలు పడే బాధలు వర్ణనాతీతం..

ఆటోల ఇష్టారాజ్యం..

ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఆటో డ్రైవర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మేజర్ పంచాయతీలైన చిన్నాపురం గ్రామానికి వెళ్లాలంటే నాగపోతరావు సెంటరులోని సర్వీస్ ఆటోలనే ఆశ్రయించాలి. అవి లేకపోతే బాడుగకు ఆటో మాట్లాడుకుని వెళ్లాల్సిన దుస్థితి.

✦ తాళ్లపాలెం పంచాయతీకి వెళ్లాలన్నా ఇదే పరిస్థితి. ఆటో డ్రైవర్లు అడిగినంత ఇవ్వాల్సిందే. ముఖ్యంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి మచిలీపట్నం మండలంలోని గ్రామాల్లో బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నిలిపివేసిన సర్వీసులు



బస్సుల కోసం నిరీక్షిస్తున్న గ్రామీణులు

మండలంలోని 34 పంచాయతీలను చూసుకుంటే ఆర్టీసీ వారు నిర్దేశించిన నిబంధనల ప్రకారం అన్ని వేళల్లో బస్సు సౌకర్యం ఉన్న గ్రామాలను వేళ్లమీదనే లెక్కించవచ్చు. పోలాటితిప్ప, కోన, పల్లెతుమ్మలపాలెం గ్రామాలకు గతంలో ఉన్న బస్సు సౌకర్యాన్ని నిలిపివేశారు. గ్రామస్థుల కోరికపై ఇటీవలే దాన్ని పునరుద్ధరించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం, సాయంత్రంతో పాటు మధ్యలో కొన్నిసార్లు మాత్రమే గ్రామాల్లోకి బస్సులు వస్తున్నాయి. భోగిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లాలంటే సిటీ బస్సో లేక ఆటోలనే ఆశ్రయించాల్సిన పరిస్థితి. నెలకుర్రు, చిన్నాపురం, వాడపాలెం, వాడగొయ్యి, ఎన్.గొల్లపాలెం, పెదయాదర, కమ్మవారిచెరువు, మాలకాలలంక, బుద్దాలపాలెం, బొర్రపోతుపాలెం,పెదపట్నం, కానూరు, తాళ్లపాలెం, తదితర గ్రామాలకు వెళ్లాలంటే ఆటోలే దిక్కు.

మరికొంత కాలం నిరీక్షణ తప్పదు: సత్యనారాయణమూర్తి, మచిలీపట్నం డిపో మేనేజర్

గ్రామీణ ప్రాంతాల్లో అనేక చోట్ల బస్సు సదుపాయం లేని మాట వాస్తవమే. ఈ విషయం గతంలోనే మా దృష్టికి వచ్చింది. అయితే ఆర్టీసీ సేవల పునరుద్ధరణ అంశంలో మాకు ఎటువంటి ఆదేశాలు ప్రభుత్వం నుంచి అందలేదు. అందువల్ల మేము ఏమీ చేయలేని పరిస్థితి. ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వానికి నివేదిస్తాం. అక్కడ నుంచి అనుమతి వచ్చేవరకు వేచి ఉండాల్సిందే.

అవయవదానంపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ధన్వంతరీ ఆచార్య

భాస్కరపురం,న్యూస్‌టుడే: పుట్టిన ప్రతి మనిషి మరణించాల్సిందే. కానీ మరణం సంభవించిన తరువాత కూడా తన శరీరంలోని అవయవాలను దానం చేయడం ద్వారా ఇతరులను బతికించవచ్చని డా. బి. ధన్వంతరీ ఆచార్య అన్నారు. ఆదివారం స్థానిక రోటరీ హాలులో అంతర్జాతీయ అవయవదాన దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ధన్వంతరీ ఆచార్య మాట్లాడుతూ మనిషి మరణించిన తర్వాత తన అవయవాలను దానం చేసి 8మందిని బతికించవచ్చని తెలిపారు. అవయవదానం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అవయవదానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నిర్మలాదేవి, సాయిప్రసాద్,పూర్ణచందర్రావు, సోమేశ్వరరావు, తదితరులు ప్రసంగించారు. పలువురు రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'జగన్ హుందాగా వ్యవహరించాలి'



మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యుడు అయోధ్యరామయ్య, ఫణికుమార్

భాస్కరపురం,న్యూస్‌టుడే: ప్రతిపక్షనేత స్థానంలో ఉన్న జగన్ దిగజారుడు రాజకీయానికి స్వస్తి పలికి హుందాగా వ్యవహరించాలని పలువురు తెదేపా నాయకులు హితవుపలికారు. పెదకరగ్రహారం ఎంపీటీసీ సభ్యుడు బోలెం అయోధ్య రామయ్య మట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలను రెచ్చగొట్టేలా ముఖ్యమంత్రిపై ఉద్దేశపూర్వకంగా వైకాపా నాయకుడు జగన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. నంద్యాలలో జరుగుతున్న ఎన్నికల్లో జగన్ ఎన్ని కుట్రలు పన్నినా విజయం తెదేపాదేనన్నారు. చంద్రబాబు వయస్సుని కూడా పరిగణలోకి తీసుకోకుండా జగన్ చేస్తున్న విమర్శలు ఆయన అవివేకానికి నిదర్శనమని తెదేపా నాయకుడు పివి. ఫణికుమార్ అన్నారు.

మచిలీపట్నం

'వనం-మనం'లో మొక్కల పంపిణీ

బంటుమిల్లి, న్యూస్‌టుడే: వనం-మనం కార్యక్రమంలో భాగంగా స్థానిక పెందుర్రు రోడ్డులో గల భార్గవరామ్ ఫిల్లింగ్ స్టేషను (ఆయిల్ బంకు) యజమాని గాజుల సాంబయ్యనాయుడు సారథ్యంలో ఆదివారం మొక్కలు పంపిణీ చేశారు. కృత్తివెన్ను ఎంపీపీ వలవల సత్యనారాయణ, పెందుర్రు సర్పంచి ప్రత్తి శ్రీనివాసరావు, కృత్తివెన్ను మండల ప్రముఖులు పిన్నెంటి మహేష్, కూనసాని తాతాజి, కూనసాని లక్ష్మోజి పాల్గొన్నారు.

సాగరతీరం.. ఎంతో ఉల్లాసం

ఆదివారం బీచ్‌లో పర్యాటకుల సందడి



బీచ్‌లో స్నానాలు చేస్తున్న పర్యాటకులు

మంగినపూడి(పోర్టురోడ్డు), న్యూస్‌టుడే: ఉవ్వెత్తున ఎగసిపడే కడలి తరంగాలు.. వాటిని చూస్తూ సంతోషంతో కేరింతలు కొట్టే చిన్నారులు. ఆనందాన్నిచ్చే బైక్ రైడింగ్. సాహసంతో చేసే గుర్రపుస్వారీలతో మంగినపూడి బీచ్ ఆదివారం సందర్శకులతో కళకళలాడింది. జిల్లా కేంద్రమైన మచిలీపట్నం మండలం మంగినపూడి గ్రామంలోని బీచ్‌కు పర్యాటకులు అధికసంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో బీచ్ ఆదివారం నూతనశోభను సంతరించుకుంది. పలువురు చిన్నారులు బీచ్‌లో ఏర్పాటుచేసిన మోటార్‌బైక్‌పై షికార్లు చేసి సరదాగా గడిపారు. మరికొందరు గుర్రంపై స్వారీలు చేస్తూ కేరింతలు కొట్టారు. కొందరు యువతీ యువకులు చేతిపై పచ్చబొట్లు వేయించుకున్నారు. ముఖ్యంగా యువకులు సాగరంలో స్నానాలు చేస్తూ ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. వసతుల కొరత మాత్రం పర్యాటకులను ఇబ్బందులకు గురిచేస్తోంది. పాలకులు బీచ్‌ను అభివృద్ధి పరచే దిశగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



స్పోర్ట్స్ బైక్‌పై సందడి



సందర్శనకు వచ్చిన హిమాచల్‌ప్రదేశ్ వాసులు

భక్తి శ్రద్ధలతో హోమాలు



హోమ క్రతువును నిర్వహిస్తున్న పండితులు

మచిలీపట్నం సాంస్కృతికం న్యూస్‌టుడే: వేదమంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో మూల మంత్ర హోమాలను నిర్వహించారు. పట్టణంలోని శివగంగ కాలేఖాన్‌పేట సెంటర్ విజయగణపతి స్వామి ప్రతిష్ఠా మహాకుంభాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పలు హోమక్రతువులను చేపట్టారు. విజయవాడ నవులూరి సాయిబాబు దీక్షితులు వైదిక నేతృత్వంలో గూడూరు రామకృష్ణ ఆంజనేయ శివాచార్య, చేబ్రోలు మురళీ మనోహర్‌ల బృందం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అంతకుముందు గోపూజ, అఖండ దీపారాధన తదితర కార్యక్రమాలను శాస్త్రబద్ధంగా నిర్వహించారు.

విద్యార్థులకు పోటీలు



శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో చిన్నారులు

గొడుగుపేట,న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని శ్రీబృందావన గోసంరక్షణ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమిని పురస్కరించుకుని వివిధ రకాల పోటీలు నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహ సోమయాజీ వైశ్య భవనంలో పవిత్ర వేషధారణ, మధురాష్టకం పఠన పోటీలు నిర్వహించారు. అవోపా జిల్లా అధ్యక్షుడు పి.సూర్యవరప్రసాద్ న్యాయనిర్ణేతగా వ్యవహరించగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. వారు ప్రదర్శించిన వేషధారణలు ఆకట్టుకున్నాయి.

చెరువులో ఇసుక తవ్వకాలపై పరిశీలన

కలపటం (గూడూరు గ్రామీణం): కలపటం చెరువు అక్రమ తవ్వకాలపై 'ఎందుకంతం ప్రేమ' శీర్షికన శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆదివారం ఆర్‌డీవో సాయిబాబు, తహసీల్దారు రోజా, సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్లి చెరువుని పరిశీలించారు. అక్కడ ఇసుక తవ్విన తీరు, నిల్వలను పరిశీలించారు. స్థానికుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక అక్రమ తవ్వకంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని వారు తెలిపారు.

రచయిత పాండు రంగారావుకి నివాళులు

మచిలీపట్నం సాంస్కృతికం న్యూస్‌టుడే: రచయిత కోడూరు శ్రీపాండురంగారావు మృతి సాహిత్య లోకానికి తీరని లోటని జిల్లా రచయితల సంఘ అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు అన్నారు. ఎన్నో గ్రంథాలు రచించిన పాండు రంగారావు (80) శనివారం మృతి చెందారు. ఆయన మరణం పట్ల రచయితల సంఘం ప్రతినిధులు, ప్రముఖ కవి పువ్వాడ తిక్కన సోమయాజి తదితరులు సంతాపం ప్రకటించారు. వీరు రచించిన వేంకటేశ్వర శతకం, అశ్వమేధం, రామప్ప రాజమహేంద్రం తదితర గ్రంథాలు సాహిత్యాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వీరి కలం నుంచి జాలువారిన మహాభారత వంశానుక్రమణిక గ్రంథాన్ని ఆవిష్కరించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈలోగా పాండురంగారావు మృతిచెందడంతో అభిమానులు ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు.

వారి కష్టాన్ని గుర్తిద్దాం

శుభ్రత పాటిద్దాం



మురుగు కాలువలో సిల్టు తీస్తున్న సిబ్బంది

రహదారిపై మురుగు కాలువ పక్కనుంచి వెళుతుంటే వెంటనే ముక్కు మూసుకుంటాం.అలాంటిది రోజంతా మురుగులో ఉండి కష్టపడి పని చేసేవారికి ఇంకెలా ఉంటుంది. ఓ సారి ఆలోచించండి.

భాస్కరపురం, న్యూస్‌టుడే

పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న డ్రెయినేజీల్లో ఉన్న వ్యర్థాలు,చెత్తా చెదారం తొలగించడానికి పాలకవర్గం రూ.30 లక్షలు ఖర్చు చేస్తుంది. పలు ప్రధాన రహదారుల వెంబడి ఉన్న డ్రెయినేజీలలో పేరుకుపోయిన చెత్తను తొలగించడానికి పారిశుద్ధ్య కార్మికులను నియమించారు. కొద్ది రోజుల నుంచి వీరు నిర్విరామంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు మురుగు కాల్వల్లో ఉన్న సిల్టు తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారు. ఇళ్లలోనూ, దుకాణాల నుంచి వచ్చే చెత్తతో పాటు గాలికి ఎగిరి వచ్చే కాగితాలు,ఆకులు డ్రెయినేజీలలోకి వెళ్లడం ద్వారా అవి చెత్తతో నిండిపోతున్నాయి. దీంతో మురుగునీరు పారుదలయ్యే అవకాశం లేక నీరు రోడ్లపైకి చేరుతుంది. డ్రెయినేజీలను శుభ్రపరచడం కోసం గత కొన్ని రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు పడుతున్న శ్రమ వర్ణనాతీతం.

ఇలా చేస్తే..

ప్రజలు, వ్యాపారులు ఇకనైనా చెత్తను చెత్తకుండీలో వేసి కేవలం వాడుక నీరు మాత్రమే డ్రెయినేజీల్లోకి వెళ్లేలా ఇనుప జల్లెడను ఏర్పాటు చేసుకుంటే బావుంటుంది. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి వార్డులో తప్పనిసరిగా చెత్తకుండీలను ఏర్పాటు చేస్తే ఈ సమస్య వచ్చేది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు సాధ్యమైనంత వరకు తమ పరిసరాలతో పాటు మురుగుకాలువల్లో కూడా చెత్తాచెదారాన్ని వేయకుండా జాగ్రత్తలు పాటిస్తే పారిశుద్ధ్య సమస్య చాలావరకు పరిష్కారమవుతుంది.

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Sri క్యాండిల్స్: మైనపుఒత్తులు మీ ద్వారా తయారుచేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73959 09546, 80561 01021.

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥, ✆ 97054 98444.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, విజయవాడ. ✆ 88972 67259.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ & మూతలు తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరకు కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 98483 43452.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

EDUCATION

ప్రభాస్ కాలేజ్ VJA: Distanceలో BA, B.Com, B.Sc, BBA, BHM, MA, M.Com, M.Sc, MHRM, MBA, MCA, BLiS, MLiS, UNIV ఫీజు మాత్రమే. ఎగ్జామ్స్ Dec-17. ✆ 2532525, 94418 02525.

COACHING CENTRES

Inter/Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

HOME NEEDS

MOSQUITO SCREENS

Image మస్కిటోనెట్స్ డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.

MARRIAGE SERVICES

JEWELLERY

బెన్‌టెక్స్ & 1 గ్రామ్ జ్యూయలరీ
సాయి శ్రీనివాస పెరల్స్
Bentex & 1 Gram Jewellery
89, Swarnalok Complex, Vijayawada-2. ✆ 2576518
శ్రావణ మాసం సందర్భంగా FLAT
యాంటిక్ పై 50% OFF
Beads పై 30% OFF
CZ Bentex పై 25% OFF
Maina®
Opp. Fortune Murali Park, M.G. Road, Vijayawada-10. ✆ 9581367999

REAL ESTATE

FLAT FOR SALE

Penamaluru- CRDA Approved Ready to Occupy. 1266 S.Ft. E/F, 2 BHK Flat at Srihari Gardens @ 2700/- S.Ft. ✆ 70329 00579.

Luxury Flats Fully Finished 2, 3 B/R Flats for Sale in High Secured Luxury Gated Community @ Kanuru, Vijayawada. ✆ 98852 88853.

NTR హౌసింగ్ ప్రీమియం అపార్ట్‌మెంట్స్ విజయవాడ బందరు రోడ్డుకు అతి దగ్గరలో 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ఆధునిక సదుపాయాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర॥ 92464 82022, 94401 20033, 73372 43565.

గుణదల to నున్న రోడ్డులో Power Grid దగ్గర, Main Roadకు ఆనుకొని, Gated కమ్యూనిటీలో 2&3 BHK ఫ్లాట్లు అమ్మకం. pmay స్కీము వర్తిస్తుంది. EMI సౌ॥. 90% Loan ✆ 95053 31020.

VJA లక్ష్మీపతినగర్, ఆటోనగర్ గేటు వద్ద 3 BHK ఇండివిడ్యువల్ ఫ్లోరు అమ్మకం. తూర్పు ఫేస్ 2200 S.Ft బ్రాండెడ్ ఫిటింగ్స్‌తో గృహప్రవేశానికి సిద్ధం. ✆ 90144 47273, 98499 95877.

3BHK Luxury Flat 1st Floor Ready to Occupy at Gollapudi one Centre, Krishna Dist. Contact: 9246542952/ 9546579542

పోరంకి బందరురోడ్డుకి దగ్గరగా SGR టవర్స్ నందు 38 ల॥ నుండి 2 BHK, 3 BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో గృహప్రవేశమునకు సిద్ధంగా వున్నవి. ✆ 92489 31111.

ప్రకాశం బ్యారేజి సమీపంలో ఉండవల్లి సెంటర్ దగ్గర 2,3 బెడ్‌రూమ్ ఫ్లాట్స్ అన్ని అత్యాధునిక వసతులతో 100% వాస్తుతో అమ్మకానికి కలవు. 92468 84929

అజిత్‌సింగ్‌నగర్ (VJA) నందమూరినగర్‌లో అతిసువిశాలమైన 3 & 2 BHK లగ్జరీ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 98485 57673, 96668 14977.

గన్నవరం రాయ్‌నగర్ చర్చి రోడ్‌లో రవీంద్ర భారతీ స్కూల్ దగ్గర NTR ఎన్‌క్లేవ్ నందు 2BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 91000 55292.

గన్నవరం శ్రీనగర్ కాలనీలో సెయింట్ జాన్స్ స్కూల్ దగ్గర NTR ఎలైట్ నందు 3BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 91000 55292.

భారతీనగర్, వినాయక థియేటర్ ఎదురు, రింగ్‌రోడ్డు, E/F, ఫర్నిష్డ్ 2 BHK (1010 S.Ft) ఫ్లాట్ అన్ని సౌ॥తో అమ్మకం. ✆ 91773 67799.

FLAT FOR SALE
FOR COST TO COST RATE
Fully Furnished
Ready to Occupy 3BHK
Flat No. 202, 2nd Floor, Nagapurna Towers,Bellam Vari Street, Prasadam Padu, VIJAYAWADA
Cont: 9848280088

HOUSE FOR SALE

41 లక్షలకే ఇండివిడ్యువల్ హౌస్‌లు & డూప్లెక్స్ హౌస్‌లు 80% లోన్ సౌ॥తో ★ VJA సిటీ పరిధిలో ★ బందరు రోడ్డుకి దగ్గరగా అమ్మకం. ✆ 94926 74836.

VJA పటమట మరీదు పుల్లారావు వీధిలో 93 గ॥ W/F గల G + 2 హౌస్ అమ్మకమునకు కలదు. D.No.58-5-24. ✆ 99893 15271.

41 లక్షలకే Benz Circle కు 12 KM పరిధిలో 183 చ॥గ॥లో నిర్మిస్తున్న ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు 80% Loan సౌక॥తో అమ్మకం. ✆ 80961 23123.

LAND FOR SALE

చల్లపల్లి మండలం వక్కలగడ్డలో మెయిన్ రోడ్డు ప్రక్కన కృష్ణా గారి మెస్ ఇండస్ట్రీ ఎదురుగా ఉన్న 70 సెంట్ల స్థలం అమ్మబడును. Cont: 94938 52348.

ప్రకాశం జిల్లా ఉలవపాడు దగ్గర 5 1/2 య మామిడి తోట మరియు కనిగిరి దగ్గర 40 య 'Z' బ్లాక్ గ్రానైట్ పొలం కలదు. సంప్ర: 9490226884, 9063940577.

PLOT FOR SALE

ఉయ్యూరు దగ్గర CRDA ప్లాట్స్, చ॥గ॥ 5,900/-, 80% బ్యాంక్‌లోన్ బందర్‌రోడ్డుకి అతి చేరువలో, సిటీబస్‌రూట్, తక్షణం ఇళ్ళు కట్టుకొనుటకు ప్లాట్స్. 9 గ్రా॥ గోల్డ్. రి॥జి ఫ్రీ ✆ 92907 29258.

ఫ్రీ రిజిస్ట్రేషన్ గణపవరం దగ్గర విస్సన్నపేట వెళ్ళే హైవే ఫేసింగ్‌తో ప్లాట్స్ ప్రతి ప్లాట్‌కి పది సం॥ వయస్సు గల రెండు మామిడి చెట్లు కలవు. ✆ 99669 66796.

గుంటూరు జిల్లా కాజ నేషనల్ హైవే టోల్‌గేట్ దగ్గర సాయిబాబా గుడి ప్రక్కన 30 అ॥ రోడ్డుతో ఉత్తరం ఫేస్ ప్లాటు నెం: 12, 291 చ॥గ॥ అమ్మకం. ✆ 90102 13888, 97048 37308.

మంగళగిరి నేషనల్‌హైవే హ్యాపీక్లబ్ వెంచర్‌లో ప్లాటు నెం: 878, 883 తూర్పు, దక్షిణం 20 అ॥రోడ్డుతో, 510 గ॥ అమ్మకం. ✆ 97048 37308, 92464 12213.

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 93906 65999.

ఫ్లాష్... ఫ్లాష్.. అమరావతి & ORR కు దగ్గర 100 చ॥గ॥ 3.50 లక్షలు & గన్నవరం, నూజివీడులలో GPA - CRDA ప్లాట్లు కలవు. ఓపెనింగ్ ఆఫర్ 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. ✆ 89858 22844.

విజయవాడ గుంటూరు NH-5లో పెదకాకాని MRO ఆఫీసు దగ్గర హిందూఫార్మశీ కాలేజిని ఆనుకొని 497 చ॥గ॥ ప్లాటు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మకమునకు కలదు. సంప్ర. ✆ 93925 11116.

బందరురోడ్డు కంకిపాడు బైపాస్‌కి దగ్గరగా 250 గ॥ ఉడా లేఅవుట్ ప్లాటు & నెప్పల్లిలో N/E 295 గ॥ కేసరపల్లి హైవేకి దగ్గరగా 211 గ॥ అమ్మకం. ✆ 98663 53335.

గజం 4200/- అన్ని అనుమతులు, తక్షణ రిజిస్ట్రేషన్, జాతీయ రహదారిపై, జగ్గయ్యపేట మండలం, గౌరవరం గ్రామ పంచాయతీ పరిధిలో ప్లాట్స్ కలవు. ✆ 94411 74199.

AP రాజధానిలో SRM, VIT యూనివర్సిటీలకు చేరువలో CRDA అప్రూవల్‌తో 114 ఎ. గేటెడ్ కమ్యూనిటీ "శ్రీసిటి" లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌కై సంప్ర: 094904 50177.

ఆంధ్రారాజధాని అమరావతికి 5kms దూరంలో CRDA అప్రూవల్ ఎక్స్‌ప్రెస్ హైవే & IRR ఆనుకొని వెంచర్లు కలవు. బ్యాంక్ లోన్ కలదు. ✆ 9951365143

4 లక్షలతో ప్లాటు కొనండి. నెలకి రూ. 1000/- అద్దె పొందండి. రాజధానికి, హైవేకి, రింగ్‌రోడ్డుకి దగ్గర్లో. (నో బ్రోకర్స్) ✆ 99666 41969.

కొలనుకొండ మెయిన్‌రోడ్డు E/F 150 చ.గ. రెండు స్థలాలు ఇళ్ళమధ్య ప్రక్కప్రక్కన కలవు. విడిగా/మొత్తంగా అమ్మకం కలవు. చ॥గ॥ రూ.6,500 ✆ 80087 83669.

FOR ADVERTISEMENT ENQUIRY
Cell : 80087 09525
80080 12644
80087 09526
Ph : 2494900
(10 AM to 6PM)

LEASE

LEASE
Need one open yard with office approx 2000 sqft in iron market for lease for reputed firm (Mangal commercial Pvt. Ltd. of Raipur) in Vijayawada.
PLEASE CONTACT
9425285123

REPAIRS

A.Cలు, వాషింగ్‌మెషిన్స్, రిఫ్రిజిరేటర్స్, T.Vలు గ్యారంటీగా రిపేరు చేయబడును. & ప్లంబింగ్ వర్క్స్ కొరకు సంప్ర: M.R ఎలక్ట్రానిక్స్, పటమట, విజయవాడ. ✆ 83414 00281, 84999 50163.

TO-LET

Eluru Road: విజేత హాస్పిటల్ దగ్గర 3 BHK ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్ A.Cలు etc. అన్ని సౌకర్యాలతో అద్దెకు కలదు. ✆ 95053 31020.

COMMERCIAL

7500SFT (2500 X 3 Floors) Under Construction (Customisable) Commercial Space For Lease @ Donbosco School Road, Gurunanak Colony. Ph: 8639181609.

COMMERCIAL BUILDING FOR RENT
8000 Sft G+3 is available for Rent Suitable for Banks/ Offices/ShowRooms at Gollapudi. Opp: Kirana wholesale MarketYard VIJAYAWADA
Cont: 9848280088

SECONDS SALE

శ్రీ బాలాజీ ట్రేడర్స్ పాత డబుల్ కాట్, ఫర్నీచర్, బీరువాలు, A/C లు, ఫ్రిజ్‌లు, కంప్యూటర్స్, బ్యాటరీలు, పాత కలప దర్వాజాలు, మోటర్లు, ఐరన్ గ్రిల్స్ కొనబడును, అమ్మబడును. ✆ 98488 37259.

JOBS

భవిష్య డెవలపర్స్ Ltd కంపెనీకి GMలు, AGMలు, SMMలు కావలెను. Salary: 15 to 25,000/- + ఇన్సెంటివ్స్ ✆ 81210 18020.

B.Tech Civil/ Mech/ EEE/ EC (Freshers) Accountants. Exp, Hardware & Net Working/ ITI/ Diploma/ Admin Comp - Operators. ✆ 76590 33855.

Wanted Stewards & Captains For 3 Star Hotel in Vijayawada, Phone: 88855 12494.

The Houzz, Governorpet- Requires Accountant (F), Showroom Executive (F), Mktg. Executive (M). ✆ 88856 51412, 96520 14455.

Wanted Marketing Executives and Technicians to Work in Sunshine Solar System Pvt. Ltd, Vijayawada. ✆ 88866 38899, 98850 45455.

English, Social, Science, Hindi are Required. Part Time n Full Time ★ CBR School, Ketanakonda, ✆ 90320 65279.

Wanted Field/Marketing Executives for Bank Loans, Q:10th, Inter, Degree. Contact with your Resume. Cell: 96429 55788.

Wanted Senior Audit Assistant. B.Com/ M.Com, 2-5 Years Experience. Computer Knowledge for a Reputed C.A Firm in VJA-2. Mail: rao_maddula@yahoo.com ✆ 98481 47063.

A Leading Abroad Educational Company Requires 1. Marketing Executives-3, Telecallers-5. Eligibility Any Degree. Attractive Salary & Incentives. Cont: 94941 11144, 88856 41144.

Work from Home. Qul: 10వ తరగతి / ఆపైన, వీక్లీ... వీక్లీ... పేమెంట్స్, విజయవాడ. ✆ 79938 21967, 88977 64285.

అర్జెంట్‌గా కావలెను. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, మంగళగిరిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 9121572916.

సింగ్‌పూర్, సైప్రెస్, పోలెండ్, మలేషియా మరియు గల్ఫ్ దేశాలలో ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన జీతం+ వసతి. ✆ 93931 50055, 93932 50055.

హోటల్ నందు టిఫిన్‌మాస్టర్, సౌత్‌ఇండియన్ దోసామాస్టర్ మరియు అసిస్టెంట్స్ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 91778 22472, 88866 88442, 45.

Airtel సంస్థ నందు పని చేయుటకు లేడీ టెలీకాలర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. Opp: SBI, గాంధీనగర్. ✆ 99084 42541, 96765 40172.

విజయవాడ మొబైల్ షోరూమ్‌లో పనిచేయుటకు బ్రాంచి మేనేజర్స్, క్యాషియర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. జీతం: 10K to 20K. కాల్/ వాట్సప్. ✆ 95059 49433.

ట్విల్స్ క్లాతింగ్ లిమిటెడ్ వారి గోడౌన్ నందు పనిచేయుటకు హెల్పర్లు (M/F) కావలెను. ఎనికేపాడు, విజయవాడ. ✆ 94407 15489, 93945 07828.

శ్రీరామ్ ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ సొల్యూషన్స్ ప్రై.లి. మైలవరం బ్రాంచినందు పనిచేయుటకు బ్రాంచి మేనేజరు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ, వయస్సు: 35 సం॥ల లోపు, ఏదైనా ఇన్సూరెన్స్ రంగం, ఇతర ఫైనాన్స్ సంస్థలలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 98498 24080, 90100 71818.

Wanted Accountants: రియల్ ఎస్టేట్ రంగంలోనే సంచలనం సృష్టిస్తూ రాజమండ్రి - విజయవాడలలో అనేక వెంచర్లు, అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్న రాకీ అవెన్యూస్‌లో పనిచేయుటకు కనీసం 10 సం॥లు అనుభవం మరియు అర్హత గల 1) సీనియర్ అకౌంట్స్ మేనేజర్-1, 2) మేనేజర్ అకౌంట్స్-1, 3) అకౌంటెంట్స్-2, 4) అసిస్టెంట్ అకౌంటెంట్స్-2 కావలెను. మంచి జీతం. సెల్: 77025 95588, 77029 15577.

విశాఖపట్నంలో స్వీట్‌షాపులో పనిచేయుటకు (Male) హోమ్‌ఫుడ్ మాస్టర్, హెల్పర్స్ సేల్స్‌మెన్స్ కావలెను. Contact: 9491862379.

ప్రముఖ ISO సర్టిఫైడ్ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు అనుభవం గల బ్రాంచ్ మేనేజర్స్ ఏరియా మేనేజర్స్ ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. సం॥ 70328 08121.

ప్రముఖ గైనిక్ హాస్పిటల్‌లో పనిచేయుటకు GNM, ANM మహిళా అభ్యర్థులు మరియు ఆయాలు కావలెను. సంప్రదించండి. ✆ 93973 41745.

ప్రముఖ Ad ఏజెన్సీలో పనిచేయుటకు ఫొటోషాప్ డిజైనర్, Tata Ace డ్రైవర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, వెల్డర్ కావలెను. సంప్ర: 98665 01439.

Foton Decors సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన 3డి స్టూడియో మ్యాక్స్ డిజైనర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్ (F) కావలెను. టూవీలర్ తప్పనిసరి. ✆ 93464 19999.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్ టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 8523087027.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

కావేరి పుష్కరాలు, మొదటి రోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాలు గోవా & కర్ణాటక AC యాత్ర Sep 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర Sep 15న, దసరాకి Sep 26న పూరి 5 రో॥యాత్ర లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం,మూకాంబిక 7 రో॥ 7200/-10-9 & 15-9 ★ కాశిమినిటూర్,కాశి,ప్రయాగ. 3రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్ 7674806567

FOR ADVERTISEMENT ENQUIRY
Cell : 80087 09525
80080 12644
80087 09526
Ph : 2494900
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

శాస్త్రవేత్త భార్గవ సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న సత్యప్రసాద్

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడ), న్యూస్‌టుడే : బయోటెక్నాలజీ, సెల్యూలర్ బయాలజీలో దేశంలోనే కొత్త ఒరవడిని సృష్టించిన పి.ఎం. భార్గవ శాస్త్రీయ దృక్పథం ఉన్న సామాజిక శాస్త్రవేత్త అని జన విజ్ఞాన వేదిక ఉమ్మడి రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విజయవాడ గవర్నర్‌పేట ఎం.బి. విజ్ఞాన కేంద్రంలో ప్రజాసైన్స్, ఉద్యమనేత, సీసీఎంబీ వ్యవస్థాపక డైరెక్టర్, అంతర్జాతీయ జీవకణ శాస్త్రవేత్త పి.ఎం. భార్గవ సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సత్యప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలను విస్తృత పరచడంలో ప్రభుత్వానికి ఆయన సలహాదారుడిగా పని చేశారని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా డీఎన్ఏ, ఫింగర్‌ప్రింట్స్‌ను ఆవిష్కరించి, ఆ టెక్నాలజీ అభివృద్ధి చెందేందుకు సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్(సీడీఎఫ్‌డీ) విభాగాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పుడు అదే నేర పరిశోధనకు ఎంతగానో ఉపయోగపడుతోందని చెప్పారు. అనంతరం విశాలాంధ్ర మాజీ సంపాదకులు రాఘవాచారీ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా శాస్త్రవేత్తలకు సైంటిఫిక్ వర్కర్స్ యూనియన్‌ను ఏర్పాటు చేసిన ఘనత భార్గవకే దక్కుతుందన్నారు. నాస్తిక కేంద్రం నిర్వాహకులు విజయం మాట్లాడుతూ పీఎం భార్గవ అతిసామాన్య ప్రజల వద్దకు సైన్సును తీసుకెళ్లారని కొనియాడారు. కార్యక్రమంలో ఆలిండియా పీపుల్ సైన్స్ నెట్‌వర్క్(ఏఐపీఎస్ఎన్) జాతీయ కార్యదర్శి టి.రమేష్, ప్రజాసాహితి సంపాదకులు కొత్తపల్లి రవిబాబు, ప్రజాశక్తి బుక్‌హౌస్ సంపాదకులు ఉషారాణి, ప్రజాశక్తి ఎడిటోరియల్ బోర్డు సభ్యురాలు శాంతిశ్రీ, ఎం.బి.వి.కె కన్వీనర్ మురళీకృష్ణ, పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు, అరసం నాయకులు కొండపల్లి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.


పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రమాసుందరి, చెంచయ్య, కృష్ణ, రివేరా

'సమాజానికి విప్లవ సాహిత్యం అవసరం'

కృష్ణలంక, న్యూస్‌టుడే: సమాజంలో అసమానతలు కొనసాగినంత కాలం విప్లవ సాహిత్యం ఆవశ్యకత సమాజానికి ఎంతైనా అవసరమని విమర్శకులు సీతారాం పేర్కొన్నారు. విప్లవ రచయితల సంఘం ఆవిర్భావ దినం, చలసాని ప్రసాద్ వర్ధంతి పురస్కరించుకుని ఆదివారం విజయవాడ బుక్‌ఫెస్టివల్ గ్రంథాలయంలో విరసం ఆధ్వర్యంలో ప్రచురించిన పది పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు రమాసుందరి మాట్లాడుతూ అత్యంత సున్నితమైన అంశాలను విప్లవోద్యమ నేపథ్యంలో రచయితలు తమ కథల్లో శక్తివంతంగా చిత్రీకరించారని చెప్పారు. స్త్రీలు, అణగారిన ప్రజల జీవన సంస్కృతిని తమ కథల ద్వారా అందించారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం నెలకొన్న మత అసహనం, సామాజికవేత్తలపై జరుగుతున్న దాడులు శోచనీయమని పేర్కొన్నారు. అరసవిల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో అనువాద అభాగ్యజీవులు నవలను రచయిత్రి వేములపల్లి రాధిక ఆవిష్కరించారు. విరసం సీనియర్ నాయకులు వి.చెంచయ్య, కిరణ్, యుగంధరరావు, సీఎస్సార్ ప్రసాద్, రివేరా పాల్గొన్నారు.

శనైశ్చరస్వామి ఆలయంలో దీక్షల విరమణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం దత్త దేవాలయమైన శనైశ్చరస్వామి ఆలయంలో 19రోజులుగా స్వామి దీక్ష తీసుకున్న దీక్షాధారులు ఆదివారం దీక్షల విరమణ చేశారు. దీక్షల ముగింపు సందర్భంగా శనైశ్చరస్వామి ఆలయంలో పూర్ణాహుతి కార్యక్రమం వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ రుత్వికులు నిర్వహించారు. పూజాద్రవ్యాలు ఉంచిన పట్టు చీరను హోమగుండంలో అగ్నిదేవుడికి సమర్పించడంతో పూర్ణాహుతి తంతు ముగిసింది. కార్యక్రమంలో దుర్గగుడి ఈవో సూర్యకుమారి పాల్గొన్నారు.

ఒప్పంద ఉద్యోగులకు అండగా ఉంటాం



ప్రసంగిస్తున్న గఫూర్, పక్కన నూతన కార్యవర్గ సభ్యులు

సత్యనారాయణపురం (విజయవాడ), న్యూస్‌టుడే: ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలిలో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాము అండగా ఉంటామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ గఫూర్ అన్నారు. ఆదివారం దుర్గాపురంలోని నగర కార్యాలయంలో జరిగిన సీఐటీయూకు అనుబంధంగా ఉన్న ఏ.పి. శాక్స్ రాష్ట్ర కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్ల సంఘ జనరల్ బాడీ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చినపుడే సమస్యలు సులువుగా పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్రంలో లక్షలాదిమంది హెచ్.ఐ.వి బాధితులకు సేవలందిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగపరంగా, ఆరోగ్యపరంగా సరైన భద్రత లేకపోవడం విచారకరమన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు సరైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిందిగా ఉద్యోగుల సంఘానికి ఆయన సూచించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగుల్లోని ఉన్న అనుమానాలు తొలగించుకుని తాము పడే ఇబ్బందులపై ఐక్యతగా ఉంటూ సమస్యల సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జె.ఎ.సి నాయకులు కిషోర్‌కుమార్, ఏడుకొండలు, శాంతరాజు, జగదీష్, మధుసూధనరావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి సంఘ ప్రతినిధులు హాజరయ్యారు.

నూతన కార్యవర్గం ఎంపిక

అధ్యక్షునిగా జి.వీరభద్రరావు(ఏలూరు), ఉపాధ్యక్షులుగా జె.రాజేంద్రకుమార్(రేపల్లె), ప్రధాన కార్యదర్శిగా జి.లలిత(విజయవాడ), కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎన్.సుబ్బారావు(గుంటూరు), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి.రాజశేఖర్(గన్నవరం) ఎంపిక అయ్యారు.

చేపల చెరువు లీజు విషయంలో కొట్లాట

తండ్రీకొడుకులకు గాయాలు


బాధితులను నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

మండవల్లి, న్యూస్‌టుడే: చేపల చెరువు లీజు విషయంలో వచ్చిన వివాదం చినికి చినికి గాలివానలా మారి అన్నదమ్ముల మధ్య కొట్లాటకు దారి తీసింది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాలు ప్రకారం పెనుమాకలంక గ్రామానికి చెందిన సైదు సూరిబాబు తన ఆరెకరాల చేపల చెరువును తన తమ్ముడు సైదు కాసులకు లీజుకు ఇచ్చాడు. లీజు చెల్లింపు విషయంలో కాసులు పలుమార్లు వాయిదాలు వేయడంతో పెద్దమనుషుల మధ్య పెట్టాడు. పెద్దమనుషుల మధ్యలో విషయం తేల్చేందుకు శనివారం పంచాయతీ నిర్వహించారు. ఇందులో ఇరువురి మధ్య వాగ్వాదం నెలకొనడంతో సైదు కాసులు, కొడుకు సుబ్రహ్మణ్యం, సైదు సూరిబాబు, కొడుకు నర్సింహమూర్తిపై కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో సూరిబాబుకు నర్సింహమూర్తికి తలకు గాయాలయ్యాయి. ఇరువునికి కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడ నుంచి మచిలీపట్నం ఆసుపత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మణికుమార్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చావలిపాడులో గోశాల


చావలిపాడులో ఏర్పాటు చేస్తున్న గోశాల ఇదే

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం చావలిపాడులో జిల్లా జంతు హింస నివారణ సంఘం ఆధ్వర్యంలో గోశాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పుమేరకు ప్రతి జిల్లాలో ఒక గోశాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. కృష్ణా జిల్లాలో పదెకరాల విస్తీర్ణం చావలిపాడు ఆసుపత్రి పరిధిలోనే ఉండడంతో ఈ గ్రామాన్ని ఎంచుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరు గోశాల ఏర్పాట్లులో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. గతంలో ప్రభుత్వం నిర్వహించిన బాతుల ఫారం షెడ్లు ఖాళీగా ఉండడంతో వాటిని వినియోగంలోనికి తెచ్చేందుకు పశుసంవర్ధక శాఖాధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. షెడ్డుల మరమ్మతులకు రూ.2.5 లక్షలను విడుదల చేశారు. 15 రోజుల్లో పూర్తిస్థాయిలో వినియోగంలోని తీసుకువచ్చేందుకు చూస్తున్నారు. ఇప్పటికే జంతుహింస నివారణ సంఘం సంప్రదించాల్సిన వారి పేర్లతో బోర్డులను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఇక్కడ కోతకు తరలిస్తూ తనిఖీల్లో దొరికిన గోవులకు మాత్రమే ఆశ్రయాన్ని కల్పిస్తారని వివరించారు. రోడ్ల మీద తిరిగే వాటిని తీసుకువచ్చి ఇందులో పెట్టరని అధికారులు తెలిపారు.

విధివిధానాలు త్వరలో..

గోశాల నిర్వహణ, దాని విధివిధానాలు త్వరలో ప్రభుత్వం విడుదల చేస్తుందని విభాగ సహాయాధికారి ప్రదీప్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వీటిని త్వరితగతిన ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పశువులను సంరక్షించేందుకు రెండు షెడ్డులను, దాణా నిల్వచేసుకునేందుకు ఒక గోదామును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ విధివిధానాలు విడుదల చేసిన అనంతరం గోశాల అందుబాటులోని వస్తుందన్నారు. దీనికి అవసరమైన స్థలం ఇక్కడే అందుబాటులో ఉండడంతో చావలిపాడులో ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న కూల్చివేతలు


పోరంకి సెంటర్‌లో రాళ్ల కుప్పలుగా మారిన భవనాలు


బయటకు తరలించడానికి టిప్పర్‌లో నింపుతున్న భవన శిథిలాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: బందరు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చేపట్టిన భవనాల కూల్చివేత పనులు ఆదివారం కూడా కొనసాగాయి. భారీ భవంతులను నేల మట్టం చేశారు. కొన్నిచోట్ల ఎడాపెడా భవనాలను కూల్చివేస్తుండడాన్ని పలువురు అడ్డగించే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. తాత్కాలికంగా మొత్తం 83 భవనాలను తొలగించడం లక్ష్యంగా ఏర్పాట్లు చేసుకొన్న అధికారులు ఆదివారం సాయంత్రానికి 73 భవనాలను నేలమట్టం చేశారు. సోమవారం ఉదయానికి మిగిలిన పది భవనాలను తొలగించడానికి ప్రయత్నిస్తున్నట్లు అధికారులు వివరిస్తున్నారు. పెనమలూరు సెంటర్ నుంచి తాడిగడప సెంటర్ వరకు బందరు రోడ్డుకు ఇరువైపులా ఎక్కడికక్కడ రాళ్ల గుట్టలు పేరుకుపోగా వీటిని తొలగించడానికి సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు. వీటిని తొలగించడానికి వస్తున్న టిప్పర్‌లు, లారీలతో బందరు రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించింది. పెనమలూరు తహసీల్దారుతో పాటు మరో నలుగురు తహసీల్దారు కూల్చివేతల పనులను పర్యవేక్షించారు. ఈ ప్రాంతంలోని కార్పొరేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లితండ్రులు, ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న వాహనదారులు ఈ ప్రాంత స్వరూపం మారిపోవడంతో కొంత గందరగోళానికి గురయ్యారు. సోమవారం ఉదయానికి కూల్చివేత ప్రక్రియను పూర్తిచేసి శిథిలాలను తరలించే కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకొంటున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఉన్నతాధికారులు తమకు పూర్తిస్థాయిలో సౌకర్యాలను, యంత్రాలను సమకూర్చకపోవడంపై దిగువస్థాయి అధికారులు, సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఐదంతస్తులు, ఇతర భారీ భవంతులను కూల్చివేయడానికి అందుబాటులో ఉన్న పొక్లెయినర్ల ఎత్తు చాలకపోవడంతో ఆదరాబాదరా రబ్బీసును రప్పించి వాటిపైకి యంత్రాలను ఎక్కించి పడగొట్టాల్సి వస్తోందంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మునేరులో బాలుడి గల్లంతు

- ✦ రెండు కిలోమీటర్ల మేర వెతికినా లభ్యం కాని ఆచూకీ
- ✦ బంధువుల్లో ఆందోళన

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మునేరులో 12 ఏళ్ల బాలుడు గల్లంతైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా దర్శి మండలం రాంచంద్రాపురం గ్రామానికి చెందిన గుర్రపుశాల ఏడుకొండలు కుమారుడు వెంకట కోటేశ్వరరావు (12) మునేరులో నీటి ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు ఎస్సై అవినాష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు తిరుపతమ్మ అమ్మవారికి మొక్కు తీర్చుకునేందుకు ఆదివారం రాంచంద్రాపురం గ్రామం నుంచి ఏడుకొండలు బంధువులు సుమారు 50 మంది వరకు పెనుగంచిప్రోలు తరలివచ్చారు. వారంతా మునేటి ఒడ్డున విందు ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం అమ్మవారికి పాలపొంగళ్లు సమర్పించిన అనంతరం బంధువులంతా వంట పనుల్లో నిమగ్నమయ్యారు. ఇద్దరు మిత్రులతో కలిసి కోటేశ్వరరావు మునేరులోకి వెళ్లాడు. వారు దిగిన చోట ఏటిపాయ లోతుగా ఉండటంతో పాటు నీటి ప్రవాహం వేగంగా ఉంది. ఈత రాకపోవడంతో బాలుడు నీటిలో కొట్టుకుపోయాడు. గమనించిన మిత్రులు వెంటనే వెళ్లి ఏడుకొండలుకు విషయం చెప్పారు. వారు వచ్చి వెతికినా కనిపించలేదు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్సై అవినాష్, సిబ్బంది, స్థానికంగా ఉన్న గజఈతగాళ్లు రాత్రి 7 గంటల వరకు నదిలో సుమారు 2 కిలోమీటర్లు గాలించారు. అయినా బాలుడి ఆచూకీ లభ్యం కాలేదు. తమతో వచ్చిన బాలుడు నదిలో గల్లంతు కావడంతో మొక్కు తీర్చుకునేందుకు వచ్చిన భక్తుల్లో ఆందోళన నెలకొంది. వండుకున్న ఆహార పదార్థాలను తినకుండా రాత్రి వరకు బాలుడి కోసం వెతికారు.


మునేరు వద్ద బంధువులను విచారిస్తున్న ఎస్సై అవినాష్

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 78, రిటైల్ ధర - 92, చికెన్ విత్ స్కిన్ -129 చికెన్ స్కిన్‌లెస్ - 152
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 81, 88, 98, చికెన్ విత్ స్కిన్- 156, చికెన్ స్కిన్‌లెస్- 166

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.55 పైII. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.



గుండెల నిండా!

ఎగురవేయడంలో నియమావళి పాటించాలి

న్యూస్‌టుడే - ముదినేపల్లి

స్వాతంత్ర్య దినోత్సవానికి దేశం మొత్తం సిద్ధమవుతోంది. జిల్లాలో మంగళవారం నిర్వహించనున్న వేడుకలకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. జెండా పండుగలో పాలుపంచుకునేందుకు ప్రజలంతా తహతహలాడుతున్నారు. ఎక్కడ చూసినా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలతో చిన్నా, పెద్దా అందరిలోనూ దేశభక్తి ఉవ్వెత్తున ఎగిసిపడుతోంది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థల్లో వేడుకలకు ఏర్పాట్లు ఊపందుకున్నాయి. స్వాతంత్ర్య దిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలి. దీనికి సంబంధించి నిమాయవళిపై అవగాహన పెంపొందించుకుంటే అపశృతులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.

నియమావళి ఉల్లంఘిస్తే కఠిన శిక్ష

జాతీయ పతాక నియమావళి అనేది భారత జాతీయ పతాక వాడకాన్ని నిర్దేశించే చట్ట సమాహారం. భారత ప్రమాణాల సమితి జాతీయ పతాకం ఉత్పత్తి తగు నిర్దేశకాల ప్రకారమే జరిగేటట్లు పర్యవేక్షిస్తుంది. ఈ నియామళిని ఉల్లంఘిస్తే కఠిన శిక్ష తప్పదు. 1950, 1971లలో రూపొందించిన చట్టాల్లోని అంశాలతో కలిపి 2002లో నూతన నియమావళిని రూపొందించారు

జెండా ఆవిష్కరణ నిబంధనలు ఇవీ..

- ▲ జాతీయ జెండా మూడు రంగులు సమాన వెడల్పు గల పట్టీలుగా ఉండాలి. పైపట్టీ కాషాయంరంగు, మధ్యలో తెలుపు, దిగువన ముదురు ఆకుపచ్చ పట్టీలతో ఉండాలి.
- ▲ జెండా పరిమాణం పొడవు, వెడల్పులు 3:2 నిష్పత్తిగా ఉండాలి.
- ▲ 24 చువ్వలు గల నావికా నీలం రంగుగల ఆశోక చక్రం తెలుపు రంగు మధ్యలో ఉండాలి.
- ▲ భారత జాతీయ పతాకాన్ని ఖాదీ, చేనేత వస్త్రాలతో మాత్రమే తయారు చేయాలి. ముడిపదార్థాలుగా నూలు, పత్తి, ఉన్ని వాడవచ్చు.
- ▲ ఇతర వాటితో తయారు చేస్తే జరిమానాతోపాటు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.
- ▲ వాతావరణ పరిస్థితులతో నిమిత్తం లేకుండా సూర్యోదయమప్పుడు పతాకం ఎగురవేసి, సూర్యాస్తమయానికి ముందే దించివేయాలి.
- ▲ జెండా ఎగురవేసినప్పుడు కాషాయ రంగుపైకి రావాలి.
- ▲ జెండాను వేదికలపై నుంచి భవనాల పైకప్పు, పిట్టగోడలపై వేలాడదీయరాదు.
- ▲ ఏదైనా సమావేశంలో జెండా ప్రదర్శించదలుచుకుంటే ప్రసంగకర్తకు కుడివైపు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- ▲ జాతీయ జెండాను ఎటువంటి వాణిజ్య, ఇతర ప్రకటనలకు వినియోగించకూడదు.
- ▲ పతాక స్థంభంపైన ప్రకటనలు అతికించరాదు. రాయకూడదు. ఏవిధమైన బోర్డులు కట్టరాదు.
- ▲ ఏదైనా ప్రతిమ, జ్ఞాపక ఫలకానికి విశేషాలంకారంగానే తప్ప జెండాను ఏ వస్తువుకు తొడుగుగా వాడరాదు.
- ▲ పతాకం ఎప్పుడూ నేలను, నీటిని తాకరాదు. దిండు కవర్లు, చేతిరుమాళ్ల మీద ఎంబ్రాయిడరీ చేయకూడదు.
- ▲ జాతీయ జెండాకు సమానంగాగానీ ఇంకా ఎత్తులోగానీ ఏ ఇతర జెండా ఎగురకూడదు.
- ▲ ఊరేగింపులో, కవాతుల్లో ఇతర జెండాలతో కలిసి తీసుకువెళ్లేటప్పుడు వాటికి ముందు మధ్యలో గానీ, కుడివైపుగానీ జాతీయ జెండా ఉండేలా చూసుకోవాలి.
- ▲ జెండా ఎగురవేసేటప్పుడు, దించే సమయంలో వ్యక్తులందరూ జెండాకు అభిముఖంగా నిలబడాలి.
- ▲ జెండాను ఎగురవేసేటప్పుడు ఎట్టిపరిస్థితుల్లోను నేలను తాకకూడదు. ఎగురవేసేటప్పుడు వేగంగాను, అవనతం చేసేటప్పుడు మెల్లగా దించాలి.



రూపాయి ముడివడి అభివృద్ధి వడివడి!


జిల్లాలోని మొవ్వ పంచాయతీ చెత్త నుంచి ఆదాయం ఆర్జించడంలో ముందుంది. వర్మీ కంపోస్టు ఎరువు తయారీ ప్రారంభించిన కొన్నిరోజుల్లోనే రూ. 1.50 లక్షల ఆదాయం సాధించి మిగిలిన పంచాయతీలకు ఆదర్శంగా నిలుస్తోంది.

చల్లపల్లి, అవనిగడ్డ పంచాయతీలు దుకాణాలను అద్దెకు ఇవ్వడం ద్వారా ప్రతినెలా రూ. లక్ష చొప్పున ఆదాయం పొందుతూ ప్రత్యేకత చాటుకుంటున్నాయి. ఈ పంచాయతీలను స్ఫూర్తిగా తీసుకుని మోపిదేవి పంచాయతీలో దుకాణ సముదాయ నిర్మాణం చేపట్టారు.

జిల్లాలోని కొన్ని పంచాయతీలు కొబ్బరి చెట్లపై ఫలసాయం ద్వారా రూ. 50 వేల నుంచి లక్షకు పైగా ఆదాయం పొందుతున్నాయి. ఈ ఆదాయాన్ని మరింత పెంచేందుకు ప్రతి పంచాయతీలో కిలోమీటరుకు 400 కొబ్బరి, తదితర ఫలసాయం ఇచ్చే మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

న్యూస్‌టుడే - గూడూరు గ్రామీణం

పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అంటారు. అలాంటి పల్లెలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు అనేక పథకాలు, కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ గ్రామాల్లో సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారంకాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నచిన్న సమస్యలు పరిష్కరించాలన్నా నిధులు లేవనే సమాధానంతోనే పంచాయతీలు సరిపెట్టేస్తున్నాయి తప్ప పెంచుకునే దిశగా ఏమాత్రం చర్యలు చేపట్టడం లేదు. రకరకాల ఆదాయం ఆర్జించే మార్గాలను పాలకవర్గాలు సమర్థంగా ఉపయోగించుకున్నప్పుడే పల్లెలు ప్రగతిబాట పడతాయి.



పల్లె ముంగిట ప్రగతిబాట

పంచాయతీల అభివృద్ధికి పలు మార్గాలు

చిత్తశుద్ధితో కృషి చేస్తే ముందడుగే

పన్నుల వసూళ్ల ద్వారా...

గ్రామాల్లో పలు రకాల పన్నులు వసూలు చేసుకుని పంచాయతీల ఆదాయం పెంచుకునే అవకాశాన్ని పంచాయతీరాజ్ చట్టం కల్పించింది. ప్రస్తుతం పంచాయతీలు ఇళ్లు, చెరువులు తదితర పన్నులు మాత్రమే వసూలు చేస్తున్నాయి. ఇంకా పన్నులు వసూలు చేయాల్సిన అనేక అంశాలను మాత్రం పట్టించుకోవడం లేదని అధికారులు గుర్తిచారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 970 పంచాయతీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. పరిస్థితిని గమనించిన ప్రభుత్వం ఇటీవల జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీల ఆదాయం పెంచుకునే మార్గాలపై సర్పంచులు, కార్యదర్శులకు అవగాహన సదస్సులు నిర్వహించింది. ప్రతి పంచాయతీకి ప్రభుత్వం అందించే నిధులతోపాటు సొంతంగా ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించి, దానికి అనుగుణంగా అవసరమైన అభివృద్ధి పనులు చేపడితే ప్రతి పల్లె ప్రగతి పథంలో పయనించడం ఖాయం. ఆదిశగా అటు పాలకులు ఇటు అధికారులు కూడా సమన్వయంతో కృషి చేస్తూ చిత్తశుద్ధితో వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

ఖాళీ స్థలాలతో..

పలు గ్రామాల్లో ఎక్కడ చూసినా ఖాళీ స్థలాలు కనిపిస్తుంటాయి. ఖాళీ స్థలం విలువలో ప్రతి రూ. 100కు రూ. 0.02 వంతున లెక్కగట్టి పన్ను వసూలు చేసే అధికారం పంచాయతీలకు ఉంది.

ప్రకటన బోర్డులపై దృష్టి సారిస్తే...

☛ ఫ్లెక్సీలు, ప్రకటనల బోర్డులు తదితర ప్రచార బోర్డుల నుంచి చదరపు మీటరుకు రూ. 4.50 వంతున పంచాయతీలు వసూలు చేయవచ్చు.


☛ పంచాయతీల పరిధిలోని భూముల క్రయ విక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్ శాఖకు చెల్లించే స్టాంపు డ్యూటీలో భాగంగా 60 శాతం ఆదాయం పంచాయతీలకు వస్తుంది.

☛ జిల్లాకు సమీపంలో రాజధాని ఉండటంతో గ్రామాల్లో సైతం లేఅవుట్లు వెలుస్తున్నాయి. పరిశ్రమల ఏర్పాటుతో గూడూరు, పెడన, పామర్రు, గుడ్లవల్లేరు, ముదినేపల్లి ఇలా అన్ని ప్రాంతాల్లో వెంచర్లు వెలుస్తున్నాయి. వీటిపై పంచాయతీలు దృష్టి సారిస్తే ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.



చెత్త నుంచి ఆదాయం..

ప్రతి పల్లెలో ఉండే చెత్తను ఆ పంచాయతీకి ఆదాయ వనరుగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా ప్రతి పంచాయతీలో చెత్తనిర్వహణ కేంద్రాలు ఏర్పాటు చేసి చెత్త, పశువుల వ్యర్థాలతో వర్మీకంపోస్టు ఎరువు తయారు చేసి విక్రయించడం ద్వారా ఆదాయం ఆర్జించేలా కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా జిల్లాలో పలు రిసోర్సు కేంద్రాలు ఏర్పాటు చేసి పలువురికి శిక్షణ అందిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను చిన్నచిన్న ముక్కలుగా కత్తిరించి ప్లాస్టిక్ కంపెనీలకు విక్రయించేలా చర్యలు చేపట్టారు. ప్రతి పంచాయతీ దీనిని వినియోగించుకుంటే ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.



చెరువుల వేలంతో...

జిల్లాలోని ప్రతి పంచాయతీ పరిధిలో మూడు, నాలుగు చెరువులు తప్పనిసరిగా ఉంటాయి. వాటిని చేపల పెంపకానికి లీజుకు ఇచ్చి ఆదాయం పొందవచ్చు. పంచాయతీలకు వచ్చే ఆదాయంలో చెరువుల పాత్ర కీలకమైనది. చాలాచోట్ల చెరువులకు కాలువ నీళ్లు వచ్చే మార్గం లేదనో, గట్లు అంతంత మాత్రంగా ఉన్నాయనో ఏదో ఒక కారణంగా నిరుపయోగంగా వదిలేస్తున్నారు. చెరువులను పటిష్ఠ పరిచి వాటిని కూడా వినియోగంలోకి తీసుకువస్తే మంచి ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుంది.

దుకాణాల ద్వారా ఆదాయం

పంచాయతీలకు చెందిన దుకాణాలను లీజుకివ్వడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు. మండల కేంద్రాల్లోని పంచాయతీలతోపాటు మేజర్ పంచాయతీల్లో దుకాణాలు, ఫంక్షన్ హాళ్లు నిర్మించుకుంటే వాటిద్వారా ఆదాయం పెంపొందించుకోవచ్చు.

చెట్లు... ఫలసాయం...

పంచాయతీల్లో ఉండే వివిధ రకాల చెట్లు కూడా ఆదాయ వనరులే. ప్రస్తుతం ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రాధాన్యతను ఇస్తోంది. దీనిని వినియోగించుకుని ఆయా పంచాయతీల పరిధిలోని ఖాళీ స్థలాలు, వివిధ సంస్థల కార్యాలయాల ఆవరణల్లో మొక్కలు నాటడంతోపాటు ఇప్పటికే ఉన్నవాటిని సంరక్షించుకుంటూ లీజుకు ఇవ్వడం ద్వారా ఆదాయం పొందవచ్చు. చెరువుల గట్లపై కొబ్బరి చెట్లు పెంచుకుంటే చెరువులతోపాటు ఫలసాయం ద్వారా అదనపు ఆదాయం వస్తుంది.

ప్రతిపంచాయతీ బలోపేతం



ప్రతి పంచాయతీని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. ఆదాయం పెంచుకునే మార్గాలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి పలు సూచనలు చేస్తున్నాం. ప్రతి గ్రామంలో ఎల్ఈడీ విద్యుద్దీపాలు ఏర్పాటు చేయడం ద్వారా బిల్లులు 40 శాతం తగ్గించుకోవచ్చు. ఈ మిగులును పంచాయతీకి ఆదాయంగానే పరిగణించవచ్చు. ఇంటి పన్నులు ఆన్‌లైన్ ద్వారా చెల్లించేలా కార్యాచరణ ప్రారంభం అయ్యింది. చెత్తనుంచి ఆదాయం పెంపొందించేలా చెత్త నిర్వహణ కేంద్రాల ఏర్పాటు ముమ్మరంగా సాగుతోంది. పంచాయతీలకు రావాల్సిన అన్ని రకాల పన్నులు వసూలు చేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. ఇవన్నీ సక్రమంగా శ్రద్ధతో చేపడితే నిధుల కోసం ఎదురుచూడకుండా వచ్చిన ఆదాయంతోనే పలు అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుంది.

- సత్యనారాయణ, డీఎల్‌పీవో

కార్యదర్శుల కొరత...



ప్రస్తుతం గ్రామాలు పాలనాపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయంటే కార్యదర్శుల కొరతే ప్రధాన కారణం. ఒక్కో కార్యదర్శి ఐదారు పంచాయతీలకు బాధ్యతలు నిర్వహిస్తుండటం ఇబ్బందికరంగా ఉంది. పన్నుల వసూళ్లు తదితర కార్యక్రమాలపై కూడా ప్రభావం చూపుతోంది. ప్రభుత్వం కార్యదర్శుల ఖాళీలు భర్తీ చేస్తే గ్రామాలు అభివృద్ధి దిశగా పయనించే అవకాశం ఉంటుంది.

- గుడివాడ హనుమకుమారి, సర్పంచి, గంగ్రం

ఇదే తరుణం... పెరటి సాగు చేద్దాం

ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కూరగాయలు, ఆకుకూరలు ధరలు చుక్కలనంటుతున్నాయి. నివాస గృహాల్లో కొద్దిపాటి ఖాళీ స్థలాల్లో పెరటి కూరలుగా ఆకుకూరలు, కూరగాయలు సాగుచేస్తే ఇంటి అవసరాలు తీర్చటంతోపాటు స్వయం ఉపాధి పొందటానికి అవకాశం ఉంది. దీనిపై ఉద్యానశాఖ పలు పథకాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. పెరటిసాగు చేసే విధంగా అవసరమైన విత్తనాలు పంపిణీ చేసి ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కొందరు పెరట్లో పండించిన కూరగాయలు, ఆకుకూరలు వినియోగిస్తూ పొదుపు మంత్రం పాటిస్తున్నారు.

తాజా కూరగాయలతో లాభాలెన్నో...

పోషక విలువలతో ఆరోగ్యం

ఉద్యాన శాఖ ప్రోత్సాహం

న్యూస్‌టుడే - తిరువూరు

నివాస గృహాల్లోని ఖాళీ ప్రదేశాల్లో కూరగాయలు, ఆకుకూరలు పండించడంపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. ఇంటి ఆవరణ లేకపోతే డాబాలపైనా పెంచుతున్నారు. రసాయనాలతో కూడిన అవశేషాల్లేని కూరగాయలు, ఆకుకూరలతో ఆరోగ్యాన్ని కాపాడుకునే వీలుంది. ఇంటి పెరటిలో నీటి వసతినిబట్టి కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలను చిన్నపాటి తోటలా పెంచటానికి వీలవుతుంది. తోటకూర, పాలకూర, బచ్చలికూర, అరటి, వంగ, బెండ, చిక్కుళ్లు, దోస, సొర, పొట్ల, దొండ, టమాట వంటివి పెరట్లో సాగు చేయడానికి అనుకూలంగా ఉంటాయి. వంట, స్నానానికి వాడిన నీటిని బోదెలు చేసి పెరట్లో మొక్కలకు మళ్లించటం ద్వారా వాడుక నీటిని కూడా వినియోగించే అవకాశం ఉంటుంది. పశువుల ఎరువు, ఇతరత్రా వ్యర్థాలను ఎరువుగా వినియోగిస్తే చాలు మంచి దిగుబడి సాధించవచ్చు.



ఆకుకూరల తోటలో కలుపు తొలగిస్తున్న గృహిణి

సేంద్రియ పద్ధతులే మేలు...

సాగులో రసాయనాల వినియోగంతో దిగుబడిలో పోషక విలువలు లోపిస్తున్నాయి. సగటు మనిషి రోజుకు 280 గ్రాముల నుంచి 300 గ్రాములు వరకు ఆకుకూరలు, కూరగాయలు ఆహారంలో తీసుకోవాలి. మార్కెట్‌లో లభిస్తున్న ఆకుకూరలు, కూరగాయల్లో పోషకాలు తక్కువ మోతాదులో లభిస్తుండగా, విషతుల్యం కావటంతో వ్యాధుల బారిన పడాల్సి వస్తోంది. ఆరోగ్యకర ఆహారం అంటే విటమిన్లు, ఖనిజ లవణాలు, పీచు, పిండి పదార్థాలు కలిగి ఉండాలి. మనం తీసుకునే ఆహారంతోనే ఆరోగ్యం ముడిపడి ఉంది. రోజువారీ ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలే ప్రధాన భూమిక పోషిస్తాయి. సేంద్రియ పద్ధతుల్లో పెంచిన పెరటి కూరలు తాజావి కావటంతోపాటు రుచికరంగా ఉంటాయి.

సమయం అనుకూలం

ఇంటి పరిసరాల్లో ఆకుకూరలు, కూరగాయలు సాగు చేయటానికి ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉన్నందున ఇదే తరుణం. ఇంటి చుట్టూ ఉండే ఖాళీ ప్రదేశాల్లో, డాబాపై కుండీలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మడుల్లో పెద్దగా శ్రమలేకుండానే కూరగాయలు, ఆకుకూరలు పండించటానికి వీలుంది. కొంచెం శ్రద్ధతో కూడిన ప్రణాళికతో విత్తనాలు, మొక్కలు నాటుకుంటే ఏడాది పొడవునా కూరగాయలు, ఆకుకూరలు ఇంటి అవసరానికి సరిపడా పొందే వీలుంది. అడపాదడపా వర్షాలు కురుస్తున్నందున పెద్దగా నీళ్లు పెట్టే పని ఉండదు. అవసరమైనప్పుడు ఇంట్లో వాడిన నీటిని మళ్లిస్తే సరిపోతుంది. మరోవైపు మొక్కల మధ్య కలుపు తొలగించటం, పాదులు చేయటం వంటి పనుల ద్వారా శరీరానికి వ్యాయామం లభిస్తుంది. చివరకు అదో వ్యాపకంగా మారుతుంది.

త్వరలో విత్తనాల పంపిణీ

పెరటి తోటలు సాగుచేసే వారికి ప్రభుత్వం రాయితీపై అందించే విత్తనాలు సరఫరా చేయాల్సి ఉంది. దీనికి సంబంధించి జిల్లా నుంచి ఎంత మేర అవసరమనే ప్రతిపాదన పంపించారు. ప్రభుత్వం సరఫరా చేయగానే 11 రకాల విత్తనాలతో కూడిన ప్యాకెట్లను పంపిణీ చేస్తాం.

- వేణుమాధవ్, ఉద్యాన శాఖాధికారి, తిరువూరు

సాగులో మెలకువలు

☛ ఆకుకూరలు సాగు చేయటానికి ఖాళీ స్థలాల లభ్యతను బట్టి మడులు కట్టి 20 భాగాల మట్టిని, ఒక భాగం విత్తనాలు కలిపి వెదజల్లాలి.

☛ పలు రకాల కూరగాయలు సాగు చేయాలనే ఆలోచన ఉంటే ఖాళీ ప్రదేశాల్లో 30 నుంచి 40 సెంటీమీటర్ల లోతు భూమిని తవ్వి సిద్ధం చేసుకోవాలి.

☛ వేపపిండి కలిపి విత్తనాలు నాటితే పురుగులు తినకుండా ఉంటాయి.

☛ విత్తనాలను నాటిన మడులు, కుండీల్లో నాలుగు రోజులకోసారి నీళ్లు చల్లుతూ ఉండాలి.

☛ మొక్క పెరిగిన తరువాత అవకాశం ఉంటే పశువులు, వానపాముల ఎరువులను పాదుల్లో వేస్తూ ఉండాలి.

☛ చిక్కుడు, సొర వంటి తీగ జాతి మొక్కలు పెరగటానికి వీలుగా చిన్నపాటి పందిళ్లు సిద్ధం చేయాలి.

☛ చీడపీడలు ఆశిస్తే ఉద్యాన శాఖ అధికారుల సూచనల మేరకు వేప సంబంధిత ఎరువులను మాత్రమే పిచికారీ చేయాలి.

ప్రభుత్వ ప్రోత్సాహం...

ఇంటి పరిసరాల్లో కూరగాయలు, ఆకుకూరలు పండించుకుని కలుషితం లేని ఆహారం పొందటానికి వీలుగా ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా ప్రోత్సహిస్తోంది. రాష్ట్రీయ కృషి వికాస యోజన ద్వారా ప్రభుత్వం హైబ్రీడ్ కూరగాయల విత్తనాలు సరఫరా చేస్తోంది. వ్యవసాయ భూముల్లో సాగు చేసే రైతులతోపాటు పెరటి తోటలను సాగుచేసే పర్యావరణ ప్రేమికులను ప్రోత్సహించటానికి 11 రకాల విత్తనాలతో కూడిన ప్యాకెట్లను రాయితీపై అందిస్తోంది. నగరాల్లోని ఆవాసాల్లో మేడలు, బాల్కనీల్లో కూరగాయలు, ఆకుకూరలు సాగు చేయటానికి 50 శాతం రాయితీపై కవర్లు, మట్టి, ఎరువు మిశ్రమాలు, విత్తనాలు, పరికరాలు సరఫరా చేస్తోంది. పల్లెల్లో అయితే పందిళ్లు వేసుకోవటానికి, పెరటి కూరలు సాగు చేయటానికి పలు పథకాలను అమలు చేస్తోంది. కూరగాయలు, ఆకుకూరల కొరతను అధిగమించటానికి ప్రభుత్వం పెరటి తోటల పెంపకంపై సాగు విస్తీర్ణం పెంచటానికి దృష్టి సారించింది.

ఏ పుస్తకం కావాలన్నా సిద్ధం



రూ. 100 చెల్లిస్తే ఇంటికి పుస్తకం


చదవడానికి అనేక పుస్తకాలు...: గ్రంథాలయంలో 13,638 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఆరు తెలుగు, రెండు ఆంగ్లం దినపత్రికలు, ఆరు వారపత్రికలు, మూడు పక్షపత్రికలు, 38 మాసపత్రికలు వస్తున్నాయి. వీటిలో పోటీ పరీక్షలకు ఉపయోగపడే ఉద్యోగ సోపానం, విజేత కాంపిటేషన్, కాంపిటేషన్ సక్సెస్ రివ్యూ, ఫ్రంట్‌లైన్ పత్రికలను అందుబాటులో ఉంచుతున్నారు. 3,500 మంది జనాభా ఉన్న గ్రామంలో రోజుకు సాధారణంగా 40 మంది పాఠకులు గ్రంథాలయానికి వస్తున్నారు. పుస్తకాలు ఇంటికి తీసుకెళ్లే రోజుకు ఇద్దరు పాఠకులు మాత్రమే ఉంటున్నారు..

జిల్లా కేంద్ర గ్రంథాలయం	: మచిలీపట్నం
పుస్తకం కావాలంటే డిపాజిట్	: రూ. 200
అంతర్జాల సౌకర్యం	: గంటకు రూ. 5
జిల్లాలో శాఖా గ్రంథాలయాలు	: 108
శాఖల్లో పుస్తకానికి డిపాజిట్	: రూ. 100
పుస్తకం తిరిగి ఇచ్చేందుకు గడువు	: 14 రోజులు

న్యూస్‌టుడే - పెడన గ్రామీణం

చదువరుల అభిరుచి మేరకు పుస్తకాలు రప్పించి ఇచ్చే పద్ధతిని జిల్లాలోని గ్రంథాలయాలు అనుసరిస్తున్నాయి. ఇందులో పెడన మండలం చెన్నూరు గ్రంథాలయం ముందు వరుసలో నిలుస్తోంది. మండల ప్రధాన గ్రామం చెన్నూరు శాఖా గ్రంథాలయం పాఠకులకు కావాల్సిన పుస్తకాలు అందజేస్తోంది. రీడర్సు ఆన్ డిమాండ్ పథకం కింద నిరుద్యోగులకు పోటీ పరీక్షలు, విద్యార్థులకు అకడమిక్ పరీక్షలకు కావల్సిన పుస్తకాలు సమకూరుస్తోంది. కావల్సిన పుస్తకం పేరు, రచయిత పేరు సూచిస్తూ ఒక లేఖ అందజేస్తే 15 రోజుల్లో అందజేసే ఏర్పాటు చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమీప పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ కార్యక్రమాల్ని నెలకు రెండుసార్లు నిర్వహించనున్నారు.

చదువరుల అభిరుచి నెరవేర్చే పథకం



చెన్నూరు శాఖా గ్రంథాలయం

కోరిన పుస్తకాలు....

నిరుద్యోగులకు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు కోరితే, రప్పించి ఇస్తున్నాం. గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని వారు లక్ష్యం సాధించాలని ఆకాంక్షిస్తున్నాం. ఇంటికి పుస్తకాలు తీసుకెళ్లి చదివే పాఠకులు రూ. 100 చెల్లిస్తే సరిపోతోంది. నాలుగు ప్రాథమిక, ఒక ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నెలకు రెండు సార్లు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తాం. ఈ కార్యక్రమం ఈ నెల నుంచి ప్రారంభిస్తున్నాం. పాఠకుల సంఖ్య ఇంకా పెరగాలి. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలి.

- ఎం.శ్రీదేవి, గ్రంథ పాలనాధికారిణి



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

ప్రతిభ

అంతిమ రుణదాత ఎవరు...?

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ



రచయిత

-సి.హెచ్.వెంకట్ రెడ్డి

అసిస్టెంట్ ప్రొఫెసర్

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయుల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిచ్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

★ భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ. 5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.

★ 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పుర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం

బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం

సి) పటిష్ఠమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.

డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.

ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.

ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ. 2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

★ ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.

★ 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.

★ కరెన్సీ జారీకీ రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ. 200 కోట్ల మేర బంగారం, రూ. 200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ. 400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్టు సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

★ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.

★ పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ

బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం

సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం

డి) ఆదాయ అసమానతలు తగ్గించడం

ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం

ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం

జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

★ పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.

★ గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

ఉద్యోగాలు Jobs

గెస్ట్ ఫ్యాకల్టీ

హైదరాబాద్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: గెస్ట్ ఫ్యాకల్టీ/ పార్ట్ టైమ్ లెక్చరర్
- సబ్జెక్టులు: తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయో టెక్నాలజీ, కామర్స్
- అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/ సెట్, ఎంఫిల్/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ఎంపిక: అకడెమిక్ మెరిట్, డెమో/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. చివరి తేదీ: 18 **ఆగస్టు**

వెబ్‌సైట్: **www.tgtwgurukulam.telangana.gov.in**

IBPS - RRBs Recruitment

ప్రతిభ

No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: $A \le R \le N = G \ge T > S$
Conclusions: I. $A < S$ II. $A = S$

(2 - 3):
Statements: $C > R \le E = T$; $R < Y$; $U \ge E$

2. Conclusions: I. $C > Y$ II. $U \ge Y$

3. Conclusions: I. $U \ge R$ II. $T \le U$

(4-5):
Statements: $P \ge R = B \le S$; $C \le B > Z$

4. Conclusions: I. $Z = P$ II. $S \le Z$

5. Conclusions: I. $C < S$ II. $C = S$

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
1) LOJ 2) FID 3) RUP
4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?
B C E H L ?
1) Q 2) P 3) O
4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.


8. Who lives on the topmost floor?
1) B 2) C 3) E 4) G
5) Cannot be determined

9. Who lives immediately above D's floor?
1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?
1) Titan 2) Fastrack 3) Samay
4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?
1) Lamy 2) Pointer 3) Lexi
4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?
1) Samay 2) Fastrack 3) Timex
4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?
1) Harsh 2) Amit 3) Veena
4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?
1) Samay 2) Fastrack 3) Titan
4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.
Assumptions:
I. The format and emphasis of different types of letters is different.
II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.
Assumptions:
I. Person checking knows the desired mode of travel.
II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.
Assumptions:
I. There are different types of pens available.
II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011.
II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?
1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?
1) S, R 2) Q, S 3) R, P
4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?
1) One 2) Two 3) Three
4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?
1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?
1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?
1) O – Wednesday 2) N – Friday
3) M - Thursday 4) Q – Saturday
5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?
1) Saturday 2) Sunday 3) Thursday
4) Tuesday
5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?
1) M 2) O 3) Either M or P 4) P
5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?
1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?
1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Seminar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

చిట్కాలతో లెక్కలు సులువు

ముగిసిన 'ఈనాడు హాయ్‌బుజ్జి' శిక్షణ కార్యక్రమం



సర్టిఫికెట్లతో శిక్షణ పొందిన విద్యార్థులు

పటమట,. న్యూస్‌టుడే: లెక్కలంటే చాలా మంది విద్యార్థులు భయపడుతుంటారు. కానీ అందులోని కిటుకులు, చిట్కాలు నేర్చుకుంటే లెక్కలు ఎంతో సులువో. ఆ కిటుకులను విద్యార్థులకు నేర్పించేందుకు 'ఈనాడు హాయ్ బుజ్జీ' ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఐదో తరగతి నుంచి పదో తరగతిలోపు విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. పెన్ను, పేపరు అవసరం లేకుండా, లెక్కలను అతి సునాయాసంగా, తక్కువ సమయంలో ఎలా చేయవచ్చో శిక్షకురాలు ఎం.వెంకటేశ్వరమ్మ విద్యార్థులకు వివరించారు. రెండు ఆదివారాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణితం పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడంతో పాటు అందులోని మెలకువలను కూడా అర్థమయ్యేలా వివరించారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ధ్రువపత్రాలను ప్రదానం చేశారు.

గమనిక: లెవల్-2 శిక్షణ కార్యక్రమం ఆగస్టు 20, 27 తేదీలు (ఆదివారాలు) జరుగుతుంది. మరిన్ని వివరాలకు 8008551055 నెంబరులో సంప్రదించగలరు.

రజకుల సమస్యలను తీర్చండి



మంత్రి అచ్చెంనాయుడిని సన్మానిస్తున్న రజక సమాఖ్య సభ్యులు

సూర్యారావుపేట(విజయవాడ), న్యూస్‌టుడే: రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమానికి కృషి చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి అచ్చెంనాయుడికి ఆంధ్రప్రదేశ్ రజక సమాఖ్య డైరెక్టర్ భవిరి సింహాచలం కోరారు. ఆదివారం ఉదయం మంత్రి అచ్చెంనాయుడిని ఆయన ఛాంబర్‌లో కలుసుకుని వినతిపత్రం సమర్పించారు. రజకులకు దోబీఘాట్లు కట్టాలని వారికి అవసరమైన రుణాలను తక్కువ వడ్డీకి అందించాలని కోరారు. కార్యక్రమంలో పొదిరింటి గంగయ్య, దకమరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

16న దేవాలయాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే మనగుడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 16 దేవాలయాలను ఎంపిక చేసి శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించనున్నట్లు తితిదే విజయవాడ డిప్యూటీ ఈవో శ్రీకాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయా దేవాలయాల్లో గోపూజ, ఉట్టికొట్టే కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ మేరకు ఆదివారం స్థానిక తితిదే కల్యాణమండపంలో మేనేజర్ శోభరాణి అర్చకులకు కిట్లను పంపిణీ చేశారు. యువజన సమన్వయకర్త నాగలింగం శివాజీ, సీవీ ఆర్‌కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఓపెన్ చెస్ విజేత అభిరామ్



విజేతలతో అతిథులు జె.పాండురంగారావు, డాక్టర్ ఎం.సాంబశివరావు, టి.శ్రీనివాసరావు, తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా చెస్ సంఘం సహకారంతో తుమ్మలపల్లి చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వన్‌టౌన్‌లోని కేబీఎన్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నీలో వి.అభిరామ్ విజేతగా నిలిచాడు. మొత్తం అయిదు రౌండ్ల పాటు నిర్వహించిన ఈ టోర్నీలో వి.అభిరామ్, ఎన్.గోపికానాగసాహితి అయిదు పాయింట్లు సాధించి సమానంగా నిలిచాడు. బుచ్ హోల్డ్ పద్ధతి ద్వారా ప్రోగ్రెసివ్ స్కోర్ ఆధారంగా వరుసగా తొలి రెండు స్థానాలు ప్రకటించారు. పి.జ్యోతికిరణ్ నాలుగు పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. చిన్నారులను ప్రోత్సహించేందుకు నిర్వహించిన పోటీల్లో అండర్-7 బాలుర విభాగంలో టి.నిశ్చల్, వేదాంత్, బాలికల విభాగంలో ఎస్.రమ్య, ఎన్.నిఖిల, అండర్-9 బాలుర విభాగంలో వీఎంవీ ఆదిత్య, టి.జీవన్, బాలికల విభాగంలో వి.శ్రీనిజ వైష్ణవి, యు.స్వప్నశ్రీ, అండర్-11 బాలుర విభాగంలో కె.విష్ణు, ఎస్.సన్నీ, బాలికల విభాగంలో కె.నిరుపమ్, బి.హర్షిత, అండర్-13 బాలుర విభాగంలో బి.దీపక్, బి.హరినాథ్, బాలికల విభాగంలో బి.నిహారిక, వి.హర్షవర్ధిని, అండర్-15 బాలుర విభాగంలో తరుణ్‌భార్గవ్, ఎస్.శ్రీనివాస్, బాలికల విభాగంలో పి.మేఘన, వి.హర్షితాదేవిలు వరుసగా తొలి రెండు స్థానాల్లో నిలిచారు. కళాశాల కమిటీ అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ జె.పాండురంగారావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు అందించారు. కళాశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి డాక్టర్ ఎం.సాంబశివరావు, టి.శ్రీనివాసరావు, ఎ.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

16న జిల్లా సబ్ జూనియర్ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న నగరంలోని ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో జిల్లా సబ్ జూనియర్ (అండర్-14) ఫుట్‌బాల్ జట్టును ఎంపిక చేస్తామని ఆ సంఘం కార్యదర్శి జె.వెంకటేశ్వరరావు (కొండా) తెలిపారు. జనవరి ఒకటి, 2003 నుంచి డిసెంబరు 31, 2004 మధ్యలో జన్మించిన వారు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఒరిజనల్ వయసు ధ్రువీకరణ పత్రంతో పాటు ఆధార్ కార్డు, నాలుగు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఈ నెల 16న ఉదయం 8 గంటలకు స్టేడియంలోని ఫుట్‌బాల్ మైదానంలో హాజరవ్వాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 21 నుంచి అనంతపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల సబ్ జూనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో తలపడతారని పేర్కొన్నారు.

విజేత ఆంధ్రా బ్లూ జట్టు



విన్నర్ ట్రోఫీ అందుకున్న ఆంధ్రా బ్లూ జట్టుతో అతిథులు డీజీపీ సాంబశివరావు, ఏసీఏ మాజీ కార్యదర్శి డాక్టర్ గంగరాజు, ఏసీఏ కార్యదర్శి అరుణ్‌కుమార్, తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్రా బ్లూ జట్టు అత్యధికంగా పది పాయింట్లు సాధించి డాక్టర్ గోకరాజు గంగరాజు ట్రోఫీని కైవసం చేసుకుంది. మూలపాడులోని ఏసీఏ క్రికెట్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న క్వాడ్రాంగులర్ క్రికెట్ టోర్నీలో భాగంగా మూడో రోజైన ఆదివారం 361 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రా బ్లూ జట్టు 87.5 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 402 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. జట్టులో డి.నరేన్‌రెడ్డి 169, కరణ్ షిండే 108 పరుగులతో రాణించారు. ప్రత్యర్థి బౌలర్లు కె.సుదర్శన్ మూడు, మొహినుద్దీన్ రెండు వికెట్లు కూల్చారు. బదులుగా తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రా గ్రీన్ జట్టు 28.3 ఓవర్లలో 97 పరుగులకు ఆలౌటైంది. జట్టులో కె.సుదర్శన్ 13 పరుగులతో క్రీజ్‌లో నిలవగా.. సీఆర్‌జ్ఞానేశ్వర్ 28 పరుగులు చేశాడు. ప్రత్యర్థి జట్టు బౌలర్లు వినోద్‌నాయుడు, అబ్దుల్ హక్ చెరో మూడేసి వికెట్లు కూల్చగా.. ఉజ్వల్, కె.భీమారావు చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ముగింపు సభకు డీజీపీ ఎన్.సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరవగా.. నర్సాపురం ఎంపీ, డాక్టర్ గోకరాజు గంగరాజు గౌరవ అతిథిగా హాజరై విజేతగా నిలిచిన జట్టుకు ట్రోఫీని అందించారు. కార్యక్రమంలో ఏసీఏ కార్యదర్శి చుక్కపల్లి అరుణ్‌కుమార్, డైరెక్టర్ బి.బాపూజీ, ఏసీఏ సెంట్రల్ జోన్ కార్యదర్శి కోకా రమేష్, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

వేరుసెనగలో ఎర్రగొంగళి పురుగు



ప్రస్తుతం జూన్, జులై మాసాల్లో విత్తిన వేరుసెనగను ఎర్రగొంగళి పురుగులు ఆశించాయి. ఇవి ఒక పొలం నుంచి మరో పొలంలోకి ప్రవేశించి ఆ ప్రాంతంలోని వేరుసెనగను నష్టపరుస్తాయి. రైతులు సామూహికంగా కొన్ని నివారణ చర్యలు చేపడితే ఎర్రగొంగళిని పూర్తిగా అరికట్టవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు.

రెక్కల పురుగులు: జూన్, జులై నెలల్లో పడే వర్షాలకు భూమిలోని కోశస్థదశ నుంచి బయటకు వస్తాయి. ఈ రెక్కల పురుగులు తెలుపుతో కూడిన లేత గోధుమ రంగులో ఉండి పైరెక్కల అంచున పసుపు చార కల్గి ఉంటాయి. తల్లి రెక్కల పురుగులు ఒక్కొక్కటి దాదాపు వెయ్యికి పైగా పసుపు పచ్చని/తెల్లని గుడ్లను గుంపులు గుంపులుగా వేరుసెనగ ఆకులపై, గడ్డి మొక్కల పైన, కరెంట్ స్తంభాలపైన అలాగే పరిసర ప్రాంతాల్లో ఎక్కడబడితే అక్కడ పెడతాయి.

గొంగళి పురుగు దశ: గొంగళి పురుగు 5 దశలలో పెరిగి పెద్దదవుతుంది. గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులు పొలంలోని వేరుసెనగ, కంది, అలసంద, జొన్న వంటి పంటలను ఆశించి వాటి పచ్చదనాన్ని గోకి తింటాయి. బాగా ఎదిగిన గొంగళి పురుగులు ఆకులను, ఈనెలను పూర్తిగా తినేసి కొమ్మలు, మొదళ్లు మాత్రమే మిగులుస్తాయి. గొంగళి పురుగు చివరి దశలో, భూమి లోపలికి వెళ్లి కోశస్థ దశలోకి ప్రవేశిస్తాయి. ఈ దశలో 6-8 నెలలుండి, తదుపరి సంవత్సరం మే, జూన్ నెలల్లో పడే వర్షాలకు రెక్కల పురుగులుగా బయటకు వస్తాయి. వీటిని సకాలంలో నివారించకపోతే పూర్తి పంటను నాశనం చేసి తీవ్ర నష్టాన్ని కల్గిస్తాయి.

చేపట్టాల్సిన చర్యలు

★ వర్షం పడిన మరుసటి రోజు రాత్రి 7-10 గంటల మధ్య రైతులు సామూహిక మంటలు వేయడం ద్వారా లేదా దీపపు ఎరలను అమర్చడం ద్వారా రెక్కల పురుగులను నాశనం చేయవచ్చు.

★ గుడ్ల సముదాయాలను అప్పుడే గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులను నాశనం చేయాలి.

★ అలసంద లేదా ఆముదం ఎర పంటలను వేయడం వల్ల ఎర్రగొంగళి పురుగులు వేరుసెనగ కంటే వీటికే ఎక్కువ ఆకర్షింపబడతాయి.

★ గుడ్ల సముదాయం లేదా పిల్ల పురుగులను గమనించిన వెంటనే వేపనూనె 5 మి.లీ./లీటరు నీటికి లేదా 5 శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.

★ జిల్లేడు కొమ్మలను పొలంలో అక్కడక్కడా ఉంచడం వల్ల, పొలం చుట్టూ లోతు సాలు తీసి జిల్లేడు కొమ్మలను ఉంచడం ద్వారా పురుగులు ఆకర్షితమవుతాయి. తర్వాత పురుగులను ఏరి నాశనం చేయవచ్చు.

★ చిన్న గొంగళి పురుగులను గమనించినప్పుడు పిచికారి చేయడానికి నీటి సదుపాయం లేనట్లయితే, మిథైల్ పారాథియాన్ పొడి మందును ఎకరాకు 10 కిలోల చొప్పున చల్లాలి.

★ ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ. 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా పొలంలో పిచికారి చేయాలి.

విషపు ఎరలు: పురుగుల మీద ఒత్తుగా ఉన్న వెంట్రుకల వల్ల పురుగుల మందు పిచికారి చేసినప్పటికీ అంతగా ప్రభావం ఉండకపోవచ్చు. ఈ పరిస్థితిలో విషపు ఎరల ద్వారా ఈ పురుగులను నియంత్రించవచ్చు. వరి తవుడు 10 కిలోలు + బెల్లం ఒక కిలో + ఒక లీటరు క్వినాల్‌ఫాస్ తగినంత నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి ఎకరా పొలంలో అక్కడక్కడా చల్లి పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.

– న్యూస్‌టుడే, కలికిరి గ్రామీణ (చిత్తూరు జిల్లా)

పశువుల్లో మందగుది సమస్య

మందగుది(చిలక్కొట్టుడు) సమస్య వల్ల పశువులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటాయి. ఈ సమస్య ఉంటే వడి వడిగా నడవలేవు. శస్త్రచికిత్స ద్వారా ఈ సమస్య సరిచేయవచ్చు. ఈ సమస్యను తెలంగాణ ప్రాంతంలో దిల్ల, తిమ్మిరి, రాయలసీమలో చిలక్కొట్టుడు, కోస్తాలో మందగుది అని పిలుస్తుంటారు. మందగుది పశువులు పడుకొని లేచి నడిచినప్పుడు ఈ సమస్య బాగా కనబడుతుంది. నడిచేటప్పుడు కాళ్ల గిట్టలు నేలకు రాసుకొని అరిగిపోతాయి. పాడి పశువుల పాలదిగుబడి తగ్గిపోతుంది. కొంతమంది రైతులు మందగుది ఉన్న పశువులను హీనంగా చూస్తూ అమ్మి వేస్తుంటారు. ఈ సమస్య ఉన్న పశువును పడుకోబెట్టి ఆపరేషన్ చేసి తొడ కాలు భాగాన్ని శుభ్రపరిచి, కీలు భాగంలో గల లిగమెంట్‌ను గుర్తించి, శస్త్రచికిత్స ద్వారా కట్ చేయాలి. ఈ చికిత్స అయిన తరువాత అవసరం అనుకుంటే కట్టువేస్తారు. అవసరమైన మందులు వాడి నయం చేసుకోవచ్చు. శస్త్రచికిత్సను అనుభవం గల వైద్యునితో చేయించాలి. శస్త్రచికిత్స చేసిన పశువులు మామూలుగా నడవగలుగుతాయి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)



గ్రామ స్వరాజ్యం.. ఇంకెంత దూరం!

మన స్వాతంత్ర్యానికి ఏడు దశాబ్దాలు పూర్తి

సమస్యల చెంతనే కునారిల్లుతున్న గ్రామాలు

ప్రగతి బాటకు పునంకితం కావలసిన తరుణం

దేశ స్వరూప స్వభావం ఎరగటం వల్లే భావిభారతం పల్లెల్లోనే ఉందని, గ్రామ స్వరాజ్యమే అంతిమ లక్ష్యమని మహాత్ముడు చెప్పారు. రాజ్యాంగంలోని అధికరణం 243 (బి) ప్రకారం గ్రామ పంచాయతీ రాజ్యాంగ సంస్థే అయినా ప్రభుత్వాలు మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నాయి. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు సంక్రమించిన 29 అధికారాలను బదిలీ చేయకపోవటంతో గ్రామీణులు కలలు కల్లలే అయ్యాయి. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు, పంచవర్ష ప్రణాళికలు ఆశించిన ఫలితాలు ఇవ్వనందున గ్రామాల ఆర్థిక స్వావలంబన సాధించలేక సమస్యలతో కునారిల్లుతున్నాయి. స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు పూర్తయిన ఈ తరుణంలో ఈసురోమంటున్న గ్రామాలకు కొత్త ఊపిరిలూదడానికి పాలకులు సన్నద్ధులు కావాలి. అప్పుడే స్వాతంత్ర్యానికి పరిపూర్ణత.. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుంది. ఆ దిశగా పాలకులు, పాలన యంత్రాంగం పునరంకితం కావలసిన తరుణమిది.




తిరువూరు, న్యూస్‌టుడే

వ్యవసాయం, పశుసంవర్ధక, గ్రామీణ నీటి సరఫరా, విద్య, వైద్యం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, మహిళా శిశు సంక్షేమం, మత్స్యశాఖ వంటి ఎన్నో అంశాలు పల్లెల ప్రగతితో ముడిపడి ఉన్నాయి. గ్రామాల్లో ప్రధానంగా రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయ పరంగా అభివృద్ధి చేయటానికి మరింతగా దృష్టిసారించాల్సి ఉంది. ఒకవైపు ప్రభుత్వాలు ఏటా నిధులు మంజూరు చేస్తున్నా సమగ్రాభివృద్ధి మాత్రం సాధ్యపడటం లేదు. యంత్రాంగం నడుమ సమన్వయం కొరవటం, పర్యవేక్షణ లోపం, కార్యాచరణ, ప్రణాళికలో సమగ్రత లోపించటం వంటి కారణాలతో సమస్యల పరిష్కారానికి ఏళ్ల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ప్రాధాన్య క్రమంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామంటూ తరచూ ప్రజాప్రతినిధులు చెబుతున్న మాటలు మాత్రం కార్యరూపం దాల్చడం లేదనేది వాస్తవం.

ప్రజాభాగస్వామ్యమే కీలకం

గ్రామానికి సంబంధించి ప్రతి విషయాన్ని పంచాయతీ మాత్రమే నిర్వహిస్తుంది. ప్రజలు భాగస్వాములైతే మాత్రం పల్లెలు సర్వతోముఖాభివృద్ధి చెందుతాయి. ఈ విషయంలో మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా హివ్రేబజార్ గ్రామం ఆదర్శంగా నిలుస్తోంది. ప్రపంచంలోని వంద దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ పల్లెను సందర్శించారంటే ఇక్కడ జరిగిన అభివృద్ధి ఎటువంటిదో అర్థం చేసుకోవచ్చు. జలసంరక్షణ, పాఠశాలల ప్రగతి, దోమల నివారణ, మరుగుదొడ్లు, భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ, తాగునీరు.. తదితర ప్రతి విషయంలోనూ ఈ పంచాయతీ స్ఫూర్తినింపుతోంది. వనరులు, వసతులను, ప్రభుత్వ ప్రోత్సాహకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ, ప్రజలను భాగస్వాములను చేస్తే హివ్రేబజార్ మాదిరి మన జిల్లాలోని పంచాయతీలు రూపుదిద్దుకునేందుకు అవకాశం ఉంది.



ఇదీ సమగ్ర చిత్రం	
మొత్తం మండలాలు	50
నియోజకవర్గాలు	16
గ్రామ పంచాయతీలు	973
మొత్తం జనాభా	45,17,398
వ్యవసాయభూములు	7.37 లక్షల హెక్టార్లు
నికరపు సాగు విస్తీర్ణం	5.66 లక్షల హెక్టార్లు
మొత్తం రైతులు	5.54 లక్షలు
వ్యవసాయ కూలీలు	12 లక్షలకు పైగా

1 భరోసానివ్వని ఉపాధి హామీ



వలసల నివారణ, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించటానికే అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మాత్రం పూర్తిస్థాయి భరోసా కల్పించలేకపోతోంది. ఎంత కష్టపడినా రోజుకు రూ.150కు మించి రాకపోవటంతో శ్రామికులు పెద్దగా ఆసక్తి చూపటం లేదు. పశ్చిమ కృష్ణా ప్రాంతంలోని తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, నూజివీడు నియోజకవర్గాల పరిధిలోని వ్యవసాయకూలీలు ఏటా వలసబాట పడుతూనే ఉన్నారు. నిస్తేజంగా కన్పిస్తున్న పల్లెలకు జీవకళ తీసుకురావడానికి ఉపాధి హామీ పథకాన్ని మరింత మెరుగ్గా వినియోగించుకోవాల్సిన అవసరముంది.

2 గ్రామ సచివాలయాలకు మోక్షం



పల్లెల అభివృద్ధికి అద్దం పట్టేది గ్రామ సచివాలయాలే. స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ జిల్లాలో మూడొంతుల పంచాయతీలకు సొంత భవనాలు లేవు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం గ్రామ సచివాలయాలను సమకూర్చటంపై దృష్టి సారించింది. ఉపాధి హామీ పథకం నిధులతో నూతన భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. జిల్లాతో పాటు విజయవాడ రూరల్‌తో కలుపుకొని 158 గ్రామాల్లో రూ.22.46 కోట్ల అంచనా వ్యయంతో నూతన భవనాల నిర్మాణం చేపట్టింది. వీటిలో 112 భవన నిర్మాణాలు ఆయా దశల్లో పురోగతిలో ఉండగా, మిగిలినవి ప్రారంభించాల్సి ఉంది.

3 తాగునీటికి అలమటించాల్సిందే



పట్టణం, పల్లెలు అనే తేడా లేకుండా తాగునీటికి అలమటించాల్సిన దుస్థితి నెలకొంది. పశ్చిమ కృష్ణా పరిధిలో ఇప్పటికీ ఫ్లోరైడ్ నీటినే దాహార్తిని తీర్చుకునేందుకు వినియోగిస్తున్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారుల సమాచారం మేరకు జిల్లాలో సామూహిక రక్షిత పథకాలు 38, రక్షిత పథకాలు 2,145 ద్వారా 1,635 గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. సురక్షిత నీటి వసతి లేని గ్రామాలు ఇప్పటికీ జిల్లాలో 11 ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో రెండు రోజులకోసారి సరఫరా చేస్తున్నారు. మరికొన్నిచోట్ల క్లోరినేషన్ చేయకుండానే నేరుగా సరఫరా చేస్తుండటంతో ప్రజలు అంటువ్యాధుల బారిన పడాల్సి వస్తోంది.

4 వైద్యం అందని ద్రాక్షేనా?



ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్యం అందని ద్రాక్షగానే మిగిలింది. వైద్యుల కొరత, వసతుల లేమి, మరికొన్ని చోట్ల ఉపయోగించపోవటం వంటి కారణాలతో పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందటం లేదు. జిల్లాలో ఆరోగ్యశాఖ పరిధిలోని పీహెచ్‌సీలో 175 మంది వైద్యులు పనిచేయాల్సి ఉండగా 23 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వైద్యవిధాన పరిషత్ పరిధిలోని వైద్యశాలల్లో వైద్యుల పోస్టులు 87 వైద్యుల పోస్టులకు 22 ఖాళీగా ఉన్నాయి. కొన్నిచోట్ల మండల కేంద్రాల్లో మాత్రమే వైద్యశాలలు ఉండటంతో కనీసం 15 నుంచి 25 కిలోమీటర్ల దూరంలోని ప్రజలకు వైద్యసేవలు అందటం లేదు. అదనంగా పీహెచ్‌సీలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కాగితాలకే పరిమితమైంది.

5 విద్యాభివృద్ధికి చర్యలు అవసరం



ఇప్పటికే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలను ప్రభుత్వం మూసివేస్తుండగా మిగిలిన చోట్ల తిష్ఠ వేసిన సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అక్షరాస్యత విషయంలో రాష్ట్రం 67.02 శాతం ఉండగా జిల్లా 73.70 శాతం సాధించినా విద్యాపరంగా మరింత అభివృద్ధి సాధించాల్సి ఉంది. జిల్లాలోని 4,442 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో దాదాపు ఆరు లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. ఇప్పటికీ మూడొంతుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మృగ్యంగానే కన్పిస్తున్నాయి. పాఠశాలల హేతుబద్ధీకరణ వల్ల ఐదు కిలోమీటర్లకు పైగా రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సి ఉంది.

6 అధ్వానంగా రహదారులు



జిల్లా వ్యాప్తంగా ఆర్‌అండ్‌బీ పరిధిలో రాష్ట్ర రహదారులు 283.313 కి.మీ., జిల్లా రహదారులు 1547.565 కి.మీ., గ్రామీణ రహదారులు 1052.214 కి.మీ. విస్తరించి ఉన్నాయి. పల్లెల్లోని రహదారులు మాత్రం ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోవటం లేదు. ఇటీవల ప్రభుత్వం చంద్రన్నబాటలో భాగంగా ఉపాధి హామీ, పంచాయతీ నిధుల అనుసంధానంతో రహదారుల అభివృద్ధి చేపట్టినా కొన్నింటికే పరిమితమైంది. ఏఎంసీ, ఉపాధి హామీ నిధులతో కొన్ని అనుసంధాన రహదారులు అభివృద్ధికి నోచుకున్నాయి. ప్రధానంగా పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల పరిధిలోని రహదారులు నిధుల లేమి వల్ల రాళ్లు లేచిపోయి గోతులతో దర్శనమిస్తున్నాయి.

7 పారిశుద్ధ్యం అంతంత మాత్రమే



పల్లెల్లో పారిశుద్ధ్య పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. పంచాయతీలకు కార్మికులు లేకపోవటం, నిధుల కొరత వంటి కారణాలతో పారిశుద్ధ్యం మొక్కుబడి తంతుగా మారింది. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ ఏడాది 18,500 కంపోస్టు పిట్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ పథకం కింద జిల్లాలో 108 పనులకు పరిపాలన ఆమోదం లభించింది. ఇప్పటికే కొన్ని పంచాయతీల్లో వీటిని ఏర్పాటు చేయగా చెత్తను సేకరించే కార్మికుల నియామకం, రిక్షాలను సమకూర్చాలి ఉంది.

హాయ్! బుజ్జీ!!

కృష్ణా ముకుందా ముకుందా!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!





ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.



శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం

- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడులోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండలోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.



- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకు పైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదలకుండా అలానే ఉంది.

మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజి, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.



ఐదు తేడాలు కనుక్కోండి





కలలుకంటూ కూర్చుంటే పని అణువంతైనా ముందుకు సాగదు, కష్టపడితేనే పూర్తవుతుంది

- భగవద్గీత

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న

నవ్వుల జల్లులు!

మొదటివ్యక్తి: నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?
రెండో వ్యక్తి: ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!

- దండెం రాజయ్య, డోర్నకల్

టీచర్: గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావు?
గోపి: మీరే కదా టీచర్ పొదుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.

- ఎం. లింగమూర్తి, నల్లగొండ

చిలిపి ప్రశ్న

వేగంగా పరిగెత్తే నది?

- రెడ్డి రామలక్ష్మి, కాకినాడ

చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

గో	శ్రీ	కృ	ష్ణ	స	త్య	శ్రీ	ము
పా	కృ	ష్ణ	కు	క	ణి	రా	ద్ధ
ల	ష్ణ	లీ	య	న్న	రి	శ్రీ	యు
గో	తు	ల	మా	య్య	ము	కృ	న
పా	లా	లు	ష్ణ	కి	కుం	ష్ణ	ర్జు
ల	భా	రా	కృ	ట్ట	ద	వి	ష్ణా
రు	రం	ధ	శ్రీ	య్య	స	జ	కృ
శ్రీ	కృ	ష్ణ	పాం	డ	వీ	యం	శ్రీ

కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

L	H	R	S	H	I	K	E	S	H	A
Y	M	A	F	X	Y	T	Q	Y	Q	P
Z	U	L	C	T	R	V	K	A	H	A
F	R	Z	L	Y	G	N	D	M	R	R
P	L	M	U	K	U	N	D	A	D	M
T	I	G	N	L	I	T	D	L	B	A
Z	D	G	F	V	M	O	A	V	L	D
X	H	L	O	C	M	R	Z	R	D	H
K	A	G	G	A	Y	K	R	L	G	A
L	R	Q	D	C	N	R	M	D	G	V
M	A	D	H	U	S	U	D	A	N	A

GOVINDA,
MUKUNDA,
HRSHIKESHA,
MADHAVA,
MURLIDHARA,
ACYUTA,
DAMODARA,
MADHUSUDAN

జవాబులు: చిలిపిప్రశ్న: గంగా! చెప్పగలరా: మాధవుడు ఐదు తేడాలు కనుక్కోండి: మురళి, నెమలీక, వెన్న, కుండ, కడియం

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ. 9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహా, మ.3.15: ఈవారం – మిక్స్డ్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: తడాఖా, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: చూడాలని ఉంది, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మేజర్ చంద్రకాంత్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: పటాస్.

HBO — **ఉదయం:** 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.

కొనసాగిన విరాళాల పరంపర

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల నిత్యాన్నదాన పథకానికి నలుగురు దాతలు వేర్వేరుగా విరాళాలను ఆదివారం అందజేశారు. విజయవాడకు చెందిన లంక శ్రీనివాస్ రూ. 1,01,116, హైదరాబాద్ నివాసి రూ. 1,00,116, గుంటూరు జిల్లా మున్నంగి వారిపాలెంకు చెందిన ఈమని కనకరెడ్డి రూ. 1,00,116, విజయవాడ కానూరు ప్రాంతానికి చెందిన అట్లూరి విశ్వేశ్వరరావు రూ. 1,01,116 విరాళాన్ని అందజేశారు. దాతలు విరాళాలను దేవస్థానం ఛైర్మన్ యలమంచలి గౌరంగబాబు, దేవస్థానం సూపరింటెండెంట్లు ఆనంద్‌కుమార్, శ్రీనివాసరావుకు చెక్కుల రూపంలో అందించారు. వారికి దేవస్థానం అధికారులు ఆలయమర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేసిన తరువాత ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు.

మల్లేశ్వరాలయ అభివృద్ధికి రూ.2,60,700 విరాళం

ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరాలయ అభివృద్ధికి హైదరాబాద్ నివాసి జమ్ము సూర్యవెంటేష్ కుటుంబం రూ. 2,60,700 విరాళాన్ని ఆదివారం అందజేశారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో దాత కుటుంబానికి వేదపండితులు ఆశీర్వచనంచేయగా సూపరింటెండెంట్ శ్రీనివాసరావు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు జి.పద్మశేఖర్, ఏఈవో అచ్యుతరామయ్య పాల్గొన్నారు.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు

ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	10:55	బుధవారం మినహా
విశాఖపట్నం	15:35	బుధవారం మాత్రమే
తిరుపతి	7:55	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	15:50	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	20:00	ప్రతి రోజు
దిల్లీ	9:05	ప్రతి రోజు
దిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
దిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

దుర్గగుడి విశేషాలు



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 3గంటలకు సుప్రభాత సేవ అనంతరం అమ్మవారికి వస్త్రాలంకృత సేవను రుత్వికులు నిర్వహిస్తారు. టిక్కెట్టు రుసుము రూ. 25 వేలు చెల్లించిన ఆరుగురు భక్తులను మాత్రమే ఈపూజకు అనుమతిస్తారు. వీరికి అమ్మవారి తొలి దర్శనం, ఆశీర్వచనం ఉంటుంది.

✪ దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 4 నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ. 5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే అనుమతిస్తారు.

✪ మల్లికార్జున మహామండపం ఒకటో అంతస్తులో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్రనామార్చన పూజలు చేస్తారు.

మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి



మాట్లాడుతున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొండయ్య, చిత్రంలో కార్యదర్శి తులసీరామ్ యాదవ్, తదితరులు

సీతారాంపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఈనెల 15న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పీఎం కొండయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం సీతారాంపురంలోని అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని, తద్వారా మన జాతి ఉన్నతికి కృషి చేయాలన్నారు. కార్యదర్శి వై.తులసీరామ్‌యాదవ్ మాట్లాడుతూ ఈనెల 15న ఉదయం 10 గంటలకు సీతారాంపురంలోని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యాలయంలో నుంచి జిల్లాలోని పలు ప్రాంతాలకు భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ చేపట్టే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో అక్కడి ప్రజలతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటామన్నారు. జిల్లాలోని తెంపల్లి, గన్నవరం, కేసరపల్లి, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు, పటమట, రాణీగారితోట, రావిచెట్టు సెంటరు, మాచవరం,

15న యాదవ మహాసభ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

గులాబీతోట, బాబూరావుమేడ, ముత్యాలంపాడు, మధురానగర్, వన్‌టౌన్‌లోని యాదవ కల్యాణ మండపం వద్ద చేపట్టే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల వద్దకు ర్యాలీగా యాదవ నాయకులు బయల్దేరతారన్నారు. సమావేశంలో ఆలా బాలయ్యయాదవ్, తట్టి అర్జునరావుయాదవ్, పి. కొండలరావు యాదవ్, బొడ్డు రమేష్, భూపతిరావు యాదవ్, బొడ్డు రాధాకృష్ణయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఆనందం.. కావాలి సొంతం

ఆహ్లాద వాతావరణంలో ఆనందాల ఆదివారం









కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు



మచిలీపట్నం సాంస్కృతికం న్యూస్‌టుడే: మనస్సు ఆనందంగా ఉంటే వ్యక్తి పునరుత్తేజం పొంది రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తాడని జిల్లా కలెక్టర్ బి. లక్ష్మీకాంతం అన్నారు. కోనేరు సెంటరులో నిర్వహించిన ఆనందాల ఆదివారంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజులపాటు ఉద్యోగ బాధ్యతల్లో తలమునకలైన ఉద్యోగులు ఆటవిడుపుతో ఆనందంగా గడపటానికి ప్రభుత్వం ఆనందాల ఆదివారం నిర్వహిస్తోందన్నారు. సంతోషం సొంతం చేసుకున్నవారు ఆరోగ్యంతో మన గలుగుతారనీ, తద్వారా ఆహ్లాద వాతావరణం నెలకొనడంతోపాటు ఉత్తమ సమాజ రూపకల్పనకు దారితీస్తుందన్నారు. వాలీబాల్, టెన్నీకాయిట్, షటిల్ బాడ్మింటన్ క్రీడల్లో పాల్గొని క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ మధ్య పేద తరగతి వర్గాలు ఉత్సాహంతో ఆనందాల ఆదివారాన్ని జరుపుకోవడానికి ఆదర్శ ముఖ్యమంత్రి ఆనందాల ఆదివారాన్ని రూపొందించారన్నారు. ఆనందకరమైన జీవితంతో మానవుడు దేన్నైనా సాధించగల్గుతాడన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన కూచిపూడి నృత్యాంశాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్డీవో సాయిబాబు, జడ్పీ సీఈవో సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, పురపాలక సంఘ అధ్యక్షుడు బాబా ప్రసాద్ బీసీ సంక్షేమ డీడీ యుగంధర్ తహసీల్దార్ నారదముని, కూచిపూడి నాట్యారామం అధ్యక్షుడు కూచిభట్ల ఆనంద్, తెదేపా నాయకులు గోపీచంద్, దుర్గాప్రసాద్, పలువురు ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాల హోదాకు కృషి

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమావేశం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజినీరింగ్ కళాశాల హోదా తీసుకురావడానికి కృషి చేయాలని కమ్యునిస్టు నాయకులు సీహెచ్ బాబూరావు అన్నారు. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల 4వ ఆత్మీయ సమావేశం ఆదివారం కళాశాల కౌన్సెలింగ్ హాలులో జరిగింది. 1962 నుంచి కళాశాలలో వివిధ బ్యాచ్‌ల్లో పలు ట్రేడుల్లో విద్యనభ్యసించిన రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పూర్వ విద్యార్థులు కార్యక్రమానికి హాజరైన తమ అనుభవాలు, మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పడి 16 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాన కార్యదర్శి గోపీచంద్ వివరించారు. కళాశాల ప్రగతి, అవసరాలు, సమస్యలను ప్రిన్సిపల్ వి.ఎస్. చలపతిరావు వివరించారు. సమావేశంలో సంఘం అధ్యక్షు' ఎం.సాంబశివరావు, సభ్యులు ఎస్.ఆర్. కోటేశ్వరరావు, ఎన్. వెంకటేశ్వరరావు, ఎన్. రంగారావు, కె. అజయ్‌కుమార్, ఎన్. వెంకటరత్నం, ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షులు సీహెచ్ మధుసూదనరావు, ఎం. ప్రేమ్‌చంద్, వేణు, బాబూరావు, భానుమూర్తి పర్యవేక్షించారు. సంఘం భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి గోపీచంద్ తదితరులు

అబ్బురపరచిన అస్సామీ నృత్యాలు

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: గవర్నర్‌పేటలోని ఐ.ఎం.ఎ. హాలులో కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజుల 'ఈశాన్య, దక్షిణ రచయితల సమాగమం' ఆదివారం ప్రారంభమైంది. దీనిని ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగులో ప్రసిద్ధి పొందిన శ్రీశ్రీ గుర్రం జాషువా రచనలు హిందీలోకి ఆవిష్కరించారు. ఈ అనువాద గ్రంథాలను జి.వి.పూర్ణచంద్, నల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు ఆవిష్కరించారు. రాత్రి నిర్వహించిన అస్సామీ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కళాకారులు ప్రదర్శించిన బిహు నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది.



నృత్యం చేస్తున్న అస్సామీ యువతులు

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: కలెక్టర్

కోనేరుసెంటరు: పట్టణంలోని కాలేఖాన్‌పేట మున్సిపల్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదివారం సందర్శించారు. కలెక్టర్ రాకను తెలుసుకుని వచ్చిన విద్యార్థులతో ఆయన ముచ్చటిస్తూ పాఠశాలలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ఆరా తీశారు. పాఠశాల ప్రహరీని పూర్తి స్థాయిలో నిర్మించడంతో పాటు అసంపూర్తి తరగతి గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని, తాగునీటి పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పాఠశాలలో 300 మంది విద్యార్థులున్నారని, గతేడాది పదో తరగతిలో 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు హెచ్‌ఎం శోభారాణి కలెక్టర్‌కు వివరించారు. క్రీడాస్థలాన్ని అభివృద్ధి చేయడంతో పాటు క్రీడా పరికరాలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు కలెక్టర్‌ను కోరారు. పాఠశాల ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలు నాటి పచ్చదనాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని విద్యార్థి దశ నుంచే మంచి లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు. ఆర్డీవో సాయిబాబు, తహసీల్దార్ నారదముని, మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



పాఠశాల ఆవరణలో మొక్క నాటుతున్న కలెక్టర్

ప్రజాసేవలో ముందుండాలి

పామర్రు సిబ్బందికి ఎస్పీ ప్రశంసలు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: సందర్భానుసారం పోలీస్ సిబ్బంది సేవల్లో పాలుపంచుకోవడం అభినందనీయమని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పేర్కొన్నారు. ఆదివారం కురిసిన వర్షం కారణంగా పామర్రు-గుడివాడ ఎన్‌హెచ్ 165 రహదారిపై చెట్లు కూలాయి. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విషయాన్ని గమనించిన పామర్రు స్టేషన్ ఎస్సై, సిబ్బంది స్థానికులను చైతన్యపర్చి వారితో కలిసి చెట్లను తొలగించి జాతీయ రహదారిపై అడ్డంకులను తొలగించారు. విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ వారు అందించిన సేవలకుగాను ఎస్సై అభిమన్యు, హెచ్‌సీ జయబాబు, పీసీలు అంకబాబు, షరీఫ్‌లను అభినందించారు. పామర్రు స్టేషన్ సిబ్బందిని మిగిలిన వారు ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవలో ముందుండాలని సూచించారు.



పడిపోయిన చెట్లను తొలగిస్తున్న దృశ్యం